www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 8 మే 2024 8 పేజీలు
తూర్పుగోదావరి కాకినాడ కోనసీమ





ముంపులో రాజమహేంద్రి

- నేటికీ 20 ఏళ్ల నాటి డ్రెయినేజీ వ్యవస్థే దిక్కు
- చిన్నపాటి వర్షానికే నగరం జలమయం
- అటకెక్కిన అమృత్ పథకం..పట్టించుకోని పాలకులు
- ప్రకటనలకే పరిమితమైన నగర అభివృద్ధి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

చారిత్రాత్మక నగరం... పాలకుల నిర్లక్ష్యంతో చరిత్రలో హీనంగా మారిపోయే పరిస్థితికి చేరింది. పాలకుల అనాలోచిత నిర్ణయాలతో సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరం ముంపుబారిన పడుతోంది. నగరంలో చినుకు పడితే చిత్తడే చిత్తడి అన్నట్లుగా పరిస్థితులు నెలకొంటున్నాయి. కోట్లాది రూపాయలతో నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నామని జబ్బలు చరుచుకుంటున్న పాలకుల అభివృద్ధి ప్రకటనలకు, ఫ్లెక్సీలకే పరిమితమైంది. మంగళవారం కురిసిన వర్షమే దీనికి నిదర్శనంగా నిలుస్తోంది.

మంగళవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి నగరం అతలాకుతలమైంది. నగరంలో అనేక ప్రాంతాలు జలమయం అయ్యాయి. ముఖ్యంగా కంబాల చెరువు, హైటెక్ బస్టాండు, ఆర్యాపురం, తుమ్మలావ, డీలక్స్ సెంటర్, కోటిపల్లి బస్టాండు, వివిఎల్.పురం, రైల్వే స్టేషన్, ఆల్కట్ గార్డెన్స్ వంటి ప్రాంతాలు పూర్తిగా జలమయంగా మారాయి. నగరంలో ఉన్న డ్రెయినేజీల ద్వారా రోజుకు 60 ఎంఎల్‌డి విడుదల అవుతోంది. దీనికి వర్షం తోడైతే ఒక్కోసారి 80 ఎంఎల్‌డి నుంచి 100 ఎంఎల్‌డిల నీరు డ్రెయినేజీల ప్రవాహం జరుగుతోంది. ఇంతటి నీటి ప్రవాహాన్ని తట్టుకునే పరిస్థితి ప్రస్తుతం ఉన్న డ్రెయినేజీల వ్యవస్థకు లేదు. దీంతో డ్రెయినేజీల్లో నీరు మురుగుతోపాటూ రోడ్లపైకి చేరుతోంది.

పెరుగుతున్న నగర పరిధి

రాజమహేంద్రవరం నగర పరిధి రోజు రోజుకీ విస్తరిస్తోంది. నగర విస్తీర్ణం పెరగడంతోపాటు, గహాల సంఖ్య కూడా పెరిగాయి. నగరంలో ప్రస్తుతం 90 వేల వరకూ గృహాలున్నాయి. 2011 జనభా లెక్కల ప్రకారం సుమారు మూడు లక్షల 41 వేల మంది నగర జనాభాగా ఉంది. ప్రస్తుతం సుమారు ఐదు లక్షలకు పెరిగినట్లు ఒక అంచనా. దీంతో నీటి వినియోగం పెద్దఎత్తున పెరిగింది. రోజుకు డ్రెయినేజీల ద్వారా సుమారు 60 ఎంఎల్‌డి మురుగునీరు విడుదల అవుతోంది. ఈ మురుగునీటికి అనుగుణంగా డ్రెయినేజీ వ్యవస్థను అభివృద్ధి చేయాల్సివుంది. 20 ఏళ్ల క్రితం నగరంలో కొన్ని ప్రధాన డ్రెయిన్లను ఆధునికీకరించారు. అయితే నాటి నుంచి అదే డ్రెయినేజీల ద్వారా మురుగునీటి ప్రవాహం జరుగుతోంది. ఫలితంగా వర్షాల సమయంలో పల్లపు ప్రాంతలు జలమయం అవుతున్నాయి.



మంగళవారం కురిసిన వర్షానికి నీటమునిగిన హైటెక్ బస్టాండ్ ప్రాంతం

అటకెక్కిన అమృత పథకం

మురుగునీటి ప్రవాహానికి అవసరమైన డ్రెయినేజీ వ్యవస్థను ఆధునికీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం రాజమహేంద్రవరం నగరన్ని అమత పథకంలో ఎంపిక చేసింది. ప్రధాన డ్రెయినేజీ వ్యవస్థను ఆధునికీకరించే లక్ష్యంతో రూ.80 కోట్లతో ప్రతిపాదనలు కేంద్రానికి పంపించారు. దీనికి కేంద్ర ప్రభుత్వం ఆమోదించి మొదటి ఫేజ్‌లో మురుగునీటి ప్రక్షాళన కోసం రూ.10 కోట్లును విడుదల చేసింది. ఈ నిధుల్లో రూ.ఏడు కోట్లతో వివిఎల్ పురం ప్రాంతంలో డ్రెయినేజీ ఆధునికీకరణ పనులను ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం ఈ పనులను అటకెక్కించారనే ప్రచారం జరుగుతోంది.

అనాలోచిత నిర్ణయాలతో

నగరానికి తక్షణ అవసరమైన డ్రెయినేజీ వ్యవస్థను ఆధునికీకరించ 2లో..



సభలో మాట్లాడుతున సిఎం జగన్మోహన్‌రెడ్డి

బాబును నమ్మితే కొండచిలువ నోట్లో తలపెట్టినట్లే

కోరుకొండ సభలో సిఎం జగన్మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

చంద్రబాబును నమ్మితే కొండచిలువ నోట్లో తల పెట్టినట్టేనని సిఎం వైఎస్.జగన్మోహన్ రెడ్డి అన్నారు. కోరుకొండలో మంగళవారం ఆయన రోడ్‌షో నిర్వహించారు. దేవాలయం సెంటర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు. కొంత మంది కుట్రల వల్ల ఆఖరి నెల ప్రభుత్వ పథకాలు నిలిచిపోయాయన్నారు. దీనిపై కోర్టును ఆశ్రయించామన్నారు. జూన్ 4న తిరిగి వైసిపి ప్రభుత్వం వస్తుందని, వారంలోనే బటన్‌లు అన్నీ నొక్కి ఆగిపోయిన సొమ్ములను లబ్ధిదారుల ఖాతాలకు జమయ్యేలా చూస్తానన్నారు. పథకాలను ఆపేందుకు కొంత మంది వేస్తున్న కుట్రలను ఓటుతో సమాధానం చెప్పాలన్నారు. ఏ నెలలో ఏ పథకం వస్తుంతో తెలియ జేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఇంటి వద్దనే పాలనను రప్పించామన్నారు. 2014-2019 మధ్యలో పరిపాలన చేసిన చంద్రబాబు నాడు అనేక హామీలు ఇచ్చారన్నారు. కాని ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. ఇప్పుడు కొత్త హామీలతో ముందుకు వస్తున్నాడనానరు. పాడైపోయిన సైకిల్‌ను బాగు చేసుకోవడానికి ఆయన తాపత్రయం పడుతున్నాడన్నారు. ఇందులో భాగంగానే దత్తపుత్రునితో జతకట్టి వదినమ్మ ద్వారా ఢిల్లీ పెద్దల వద్దకు వెళ్లారన్నారు. ఆ ముగ్గురూ కలిసే మేనిఫెస్టో రాజకీయలకు తెరలేపారన్నారు.

కోరుకొండ భూముల రిజిస్ట్రేషన్ వ్యవహారాన్ని ఎంఎల్‌ఎ రాజా తన దృష్టికి తీసుకొచ్చాడన్నారు. దీనికి సంబంధించిన ఫైలు కూడా కదిలిందని, చివరి క్షణంలో ఎన్నికల నేపథ్యంలో నిలిచిందన్నారు. తిరిగి వైసిపి ప్రభుత్వ రాగానే ఈ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జక్కంపూడి రాజను ఎంఎల్‌ఎగా, గూడూరి శ్రీనివాస్‌ను ఎంపీగా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ జక్కంపూడి రాజా మాట్లాడుతూ నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో రాష్ట్రంలోనే ఉన్నతంగా తీర్చిదిద్దామన్నారు. మరోసారి గెలిపిస్తే రాజానగరం నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజక వర్గంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. రాజానగరం నియోజకవర్గంలో ఐదేళ్ల కాలంలో రూ.1,773 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రూ.1,377 కోట్లతో సంక్షే పథకాలు అందించామన్నారు. 20,170 మందికి ఇళ్ల స్థలాలు అందించామన్నారు. రెండో పంటకు పుష్కలంగా 2లో..

కార్టూ'నిజం'



జోరుగా సామాజిక సమీకరణలు

కులాల వారీగా ఆత్మీయ సమావేశాల్లో
వైసిపి, కూటమి నేతల తలమునకలు
సామాజిక వర్గాల పెద్దలకు ప్రలోభాల ఎర.?

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కాకినాడ జిల్లాలో సామాజిక సమీకరణలు జోరుగా సాగుతున్నాయి. ఎలాగైనా విజయం సాధించాలనే లక్ష్యంతో అభ్యర్థులు సామాజిక వర్గాల వారీగా ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సామాజిక తరగతులు వారీగా అభ్యర్థులు ఆత్మీయ సమావేశాలను ఏర్పాటు చేస్తూ ఆయా ఓటర్లను తమ వైపునకు తిప్పుకునే పనిలో నిమగ్నమయ్యారు. సామాజిక వర్గాల ఓట్లను గంపగుత్తగా రాబట్టుకునేందుకు అభ్యర్థులు అన్ని దారుల్నీ ఎంచుకుంటున్నారు. ఇప్పటికే పలువురు సామాజిక వర్గాల పెద్దలతో సంప్రదింపులు జరిపి ఓట్లను రాబట్టుకునే యాత్నాల్లో బిజీగా ఉన్నారు.



కాకినాడ జిల్లాలో పార్లమెంటు స్థానానికి 15 మంది, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు 93 మంది బరిలో ఉన్నారు. ప్రధానంగా వైసిపి, టిడిపి, జనసేన కూటమి అభ్యర్థులు సామాజిక వర్గాల వారీగా ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు దృష్టి సారించారు.. ఒకపక్క డోర్ టు డోర్ తిరుగుతూ విస్తత ప్రచారం చేస్తుండగా మరోవైపు కుల సమీకరణాలు పెద్ద ఎత్తున సాగిస్తున్నారు. సామాజిక వర్గాల పెద్దలతో మంతనాలు జరుపుతున్నారు. కొంతమంది అభ్యర్థులు ఒక అడుగు ముందుకేసి వారిని ప్రలోభాలకు గురి చేస్తున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి.

ఈ సారి జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పిఠాపురం నుంచి పోటీలో ఉన్నారు. ఆయన సామాజిక వర్గానికి చెందిన ఓట్లు ఎక్కువగా ఉండటంతో యాన పిఠాపురాన్ని ఎంచుకున్నారనే విమర్శలు వచ్చాయి. టిడిపి నేత, మాజీ ఎంఎల్‌ఎ వర్మ సహకారంతో మరో బలమైన సామాజిక వర్గ ఓటర్లను తన వైపునకు తిప్పికోవచ్చుననే భావనలో పవన్ కనిపిస్తున్నారు. వైసిపి అభ్యర్థి వంగా గీత కూడా ఇదే పంథాను అనుసరిస్తున్నారు. సామాజిక వర్గాల వారీగా లెక్కలు వేసుకుని వారిని ప్రసన్నం చేసుకునే పనిలో ఉన్నారు. కాకినాడ సిటీలో కూటమి అభ్యర్థిగా బరిలో ఉన్న వనమాడి కొండబాబు సైతం సామాజిక సమీకరణలకే పెద్దపీట వేస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వర్గాల వారీగా సంఘాల పెద్దలతో సమావేశాలను ఏర్పాటు చేసి వారి మద్దతును కోరుతున్నారు. అనంతరం సాయంత్రం ప్రచారానికి వెళుతున్నారు. వైసిపి అభ్యర్థి ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఇప్పటికే కొన్ని తరగతుల ఓటర్లను తన వైపునకు తిప్పుకున్నారని, పెద్ద ఎత్తున ప్రలోభాలు 2లో..

రాజకీయ పార్టీల ప్రచార వ్యయంపై నిఘా

ప్రజాశక్తి-అమలాపురం



కలెక్టర్ హిమాన్షు శుక్లా

సాధారణ ఎన్నికలు స్వేచ్ఛగా జరగడానికి రాజకీయ పార్టీల ప్రచార వ్యయంపై ప్రత్యేక నిఘా ఉంచాలని జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా ఎన్నికల పర్యవేక్షణ, పరిశీలన అధికారులకు సూచించారు. ఎన్నికలు స్వేచ్ఛగా జరగడానికి రాజకీయ పార్టీలవారు సహకరించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల కమిషన్ అన్ని వ్యవస్థలపైన, ఎన్నికల ప్రచార వ్యయం వంటి ఖర్చులపైన ప్రత్యేక దష్టి పెట్టిందన్నారు. అసెంబ్లీ నియోజ కవర్గాలు, జిల్లాల వారీగా మోహరించిన పరిశీలకుల ద్వారా ఎప్పటికప్పుడు వివరాలు సేకరించి విశ్లేషిస్తారన్నారు. సందర్భాలను బట్టి సున్నితమైన ప్రాంతాల్లో పర్యటించి అక్కడి పరిస్థితులను గమనిస్తారన్నారు.. అవసరమైన ప్రాంతాల్లో కిందిస్థాయి అధికారులతో కలసి పరస్థితులను సరిదిద్దడానికి చర్యలు తీసుకుం టారన్నారు. ఎన్నికల పర్యవేక్షణలో పాల్గొంటున్న వివిధ ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన ప్రాంతీయ, విభాగ అధిపతులు, నోడల్ ఏజెన్సీల నుంచి వివరాలు తీసుకొని సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రలోభ పెట్టే వస్తువులను జిల్లా లోనికి తీసుకుని రావడానికి వీలున్న సున్నితమైన సరిహద్దులపై గట్టిగా నిఘా ఉంచా లన్నారు.ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికై సలహాలు, సూచనలు స్వీకరిస్తారన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల అమలుపై ప్రత్యేకంగా దష్టి సారించామన్నారు. ఇందుకోసం వివిధ సంస్థలతో సమన్వయం చేసుకోవాలన్నారు. వార్తలు కౌంటర్ చేయడానికి వేగంగా చర్యలు తీసుకుంటారన్నారు.ఎన్నికలు స్వేచ్ఛగా శాంతీయుతంగా నిర్వహించేందుకు అన్ని వ్యవహారాలను జాగ్రత్తగా పర్యవేక్షిస్తారన్నారు. ఎన్నికల సిబ్బంది. భద్రతా దళాల పనితీరు, ఓటింగ్ యంత్రాల ర్యాండమైజేషన్ అంశాల ప్రత్యేక దష్టి సారించాలన్నారు. ధన బలం, మద్యం, ఉచిత వస్తువుల పంపిణీ ఆందోళనకు గురిచేస్తుందన్నారు. మద్యం, నగదు, ఇతర ప్రలోభాలకు గురిచేసే బహుమతుల రవాణాను నియంత్రిం చేందుకు అత్యంత కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. సున్నిత పరిస్థితులను రెచ్చగొట్టే వ్యాఖ్యానాలు, రాతలపైన దష్టి పెట్టామన్నారు. ఎన్నికల ప్రచారంలో ఎన్నికల కోడ్ నిబంధనలను అతిక్రమించి వ్యవహరించే వారిపైన ఇసి చర్యలు తీసుకుంటుందన్నారు. ఎవరైన ఎన్నికల ప్రవర్తన నియమావళిని అతిక్రమించి వ్యవహరిస్తున్న పరిస్థితులుంటే తమకు ఫిర్యాదు చేయవచ్చునన్నారు. వీటిలో కమిషన్ను పక్కదోవ పట్టించే ప్రయత్నాలు జరిగితే చర్యలు ఉంటాయన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు ప్రకారం వ్యయ పరిశీలకులు అభ్యర్థుల ప్రచార ఖర్చులపై ప్రత్యేక దష్టి సారించా రన్నారు. ప్రజా స్వామ్య స్ఫూర్తితో ప్రలోభాలు లేని వాతావరణంలో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు పోటీలో అభ్య ర్థులు సహకరించాలన్నారు. బ్యాంకుల్లో పెద్ద డిపాజిట్లు, నగదు ఉపసంహరణ, పోస్టల్ ఆర్డర్లు, ఆన్లైన్ పేమెంట్లపై నిఘా ఉంచాలన్నారు.

వైసిపికి మద్దతుగా ప్రచారం

ప్రజాశక్తి-కడియం

మండలంలో వారు వివిధ గ్రామాలో రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పికె.రావు, దేవాదాయ ధర్మాదాయ శాఖ సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్ పర్యటించారు. ఈ సందర్భంగా వారు బ్రాహ్మణ సంఘ పెద్దలను కలిసి కుటుంబ సంక్షేమ పాలన కొనసాగాలంటే సిఎం జగన్ను మరోసారి ముఖ్యమంత్రి కావలసి ఉందన్నారు. అందుకు మీ అందరి సహాయకారంతో మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం మండల కేంద్రమైన కడియంలో గల గోశాలను సందర్శనార్థం వెళ్లిన వారిని రాష్ట్ర వైసిపి కార్యదర్శి, బాధ్యత సేవా సంస్థ అధ్యక్షులు గిరజాల బాబు, మిత్ర బందం సత్కరించారు. కార్యక్రమంలో వె లుగుబంటి అచ్యుతరామ్, ఆర్ఎస్ఎన్.మూర్తి, దాసరి శేషగిరి, శాఖ పట్టాభి, ముద్దాల అను, పోసి కూమార్, గాయత్రి బ్రాహ్మణ మండల అధ్యక్షుడు నాని, పున్నమరాజు వీర్రాజు, మున్నంగి ప్రభాకర్ శర్మ, సర్కార్ బాషా తదితరులు పాల్గొన్నారు.

మన్యం వీరుడు అల్లూరికి ఘన నివాళి

ప్రజాశక్తి-యంత్రాంగం

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతిని మంగళవారం పలుచోట్ల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

రామచంద్రపురం: అల్లూరి సీతారామరాజు శత వర్ధంతి సభ ద్రాక్షారామలో నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా పిడిఎస్యు నాయకుడు బి.సిద్ధు, శ్రీనివాస శైల ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్స్ వై.శ్రీనివాస్,సిహెచ్.సత్యనారాయణ , పివైఎల్ నాయకులు భీమశంకర్, చింతా రాజారెడ్డి తదితరులు అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు స్ఫూర్తిని నేటి యువత అందుపుచ్చుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే అల్లూరికి భారత రత్న బిరుదు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు కె.సాయి కష్ణ, కె.కామేశ్వర రావు, కె.విష్ణు వర్ధన్, అనిల్ కుమార్, అభిషేక్ తదితరుల పాల్గొన్నారు.



ద్రాక్షారామంలో విప్లవ వీరుడు అల్లూరి వర్ధంతి సభ

ముమ్మిడివరం: చినకొత్తలంక గ్రామంలో క్షత్రియ యూత్ ఆధ్వర్యంలో అల్లూరి వర్ధంతి నిర్వహించారు. పి, ఉదయ్ భాస్కర్ వర్మ మాట్లాడారు.

కూటమి అభ్యర్థుల విజయానికి కృషి

ప్రజాశక్తి-నిడదవోలు

త్వరలో జరిగే ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ఎమ్ఆర్పిఎస్ కృషి చేయాలని దళిత వర్గాల ఫెడరేషన రాష్ట్ర అధ్యక్షులు చెట్టే రాజు అన్నారు. పట్టణం లోని ఆనంద్ ఇన్ నందు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం మంగళశారం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సి, ఎస్టిలకు చెందిన 27 దళిత పథకాలను రద్దుచేసి దళితులను మోసం చేసిన వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈ ఐదేళ్ల పాలనలో దళిత సంక్షేమానికి ఒక్క రూపాయి ఖర్చు చేయలేదన్నారు. ఎస్సి వర్గీకరణకు కూటమీ అనుకూలంగా ఉందని అందుకే కూటమికే దళితుల మద్దతు అని స్పష్టం చేశారు. దళితులపై దాడులు జరిగినా జగన్ నోరు విప్పలేదని విమర్శించారు. కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కోడి సుజ్ఞాన్ కుమార్, ఎపి ఎమ్ఆర్పిఎ ఎస్ రాష్ట్ర కార్యదర్శి సుజన్ రావు మాదిగ, రెల్లి కుల నాయకులు బొత్స నాగేంద్ర, బైపే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎమ్ఆర్పిఎస్ నాయకులు

రానున్న ఎన్నికల్లో వైసిపికి బుద్ధి చెప్పాలి

చాగల్లు దళితులను ద్రోహం చేసిన వైసిపి రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ఓడించి తగినబుద్ధి చెప్పాలని దళిత వర్గాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చెట్టే రాజు అన్నారు. మంగళవారం చాగల్లులో కరపత్రాలు ఆవిష్కరించి విలేకరులతో మాట్లాడారు. సందర్భంగా చెట్టే రాజు మాట్లాడ కూటమి సీట్ల పంపిణీలు మాల మాదిగలకు సమన్యాయం చేశారని సంతప్తి వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణకు కూటమీ అనుకూలంగా ఉందని అందుకే కూటమికే దళితుల మద్దతు అని స్పష్టం చేశారు ఈఎన్నికల్లో జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపి ఇంటికి పంపాలని పిలుపు నిచ్చారు. తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ ఆళ్ల హరిబాబు, తెలుగు యువత నాయకుడు నాదెల శ్రీరామ్ చౌదరి, జిల్లాఅధ్యక్షులు కోడి సుజ్ఞాన్ కుమార్, గాలింకి పవన్,రాము, మైనార్టీ సెల్ నాయకులు అన్వర్ భాషా, అల్తాఫ్ అహ్మద్, చౌనుగుట ఆనంద్ బాబు, బొల్లిపో సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

'ఆదిరెడ్డి' విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ కూటమి బలపర్చిన టిడిపి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్(వాసు) మంగళవారం నగరంలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 12, 13, 14, 15, 38, 40, 41 డివిజన్లలో జనసేన పార్టీ రాజమండ్రి ఇన్ఛార్జ్ అత్తి సత్యనారాయణ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్కుమార్ ఆయా డివిజన్ల ఇన్ఛార్జ్లు, మాజీ కార్పొరేటర్లు తదితర నాయకులతో కలిసి రోడ్ షో నిర్వహించారు. శ్రీనివాస్కు ఆయా డివిజన్లలో ప్రజలు పూలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి చంద్రబాబు పాలన చేస్తారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. జగన్వి నియంతృత్వ విధానాలని, వైసిపి నాయకులు సైతం ఆయన విధానాలతో విసిగి వేశారారన్నారు. పదవులు వదిలేసి భారీ సంఖ్యలో రాష్ట్ర భవిష్యత్తు కోసం వైసిపి నుంచి టిడిపిలోకి వస్తున్నారన్నారు. ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రంలోని యువత భవిష్యత్ నాశనమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు రాక, యువత ఉపాధి, ఉద్యోగావకాశాలు కోల్పోయాం ్న్నారన్నారు. డిఎస్సి ఇస్తామని ఐదేళ్లు మభ్యపెట్టారన్నారు. రాష్ట్రంలో సంక్షేమం కొరవడి సంక్షోభం నెలకొందన్నారు. రాష్ట్రంలో మళ్లీ సాధారణ పరిస్థితులు వచ్చి అభివద్ధి, సంక్షేమం దిశలో పయనించాలంటే కూటమి ప్రభుత్వం రావాలన్నారు. దోచుకో... దాచుకో నినాదంతో జగన్ పాలన కొనసాగిందన్నారు. ఎన్డిఎ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సంక్షేమ పాలన అందిస్తామన్నారు. సుందరీకరణను అభివద్ధి అని భ్రమకల్పించిన ఎంపీ మార్గాని భరత్ రామ్ కళ్లు తెరిపిస్తామన్నారు.

ముంపులో రాజమహేంద్రి

(మొదటి పేజీ తరువాయి)

కుండా ఫుట్పాత్లను నిర్మించే అనాలోచిత నిర్ణయాలతో ప్రజలు ముంపు బారిన పడుతున్నారు. సెంట్రల్ జైలు రోడ్డులో కొద్దిపాటి వర్షానికి రహదారి మొత్తం జలమయం అవుతోంది. హైటెక్ బస్టాండ్ ప్రాంతం మరింత దుర్భరంగా మారిపోయింది. ఇక్కడ ముంపు సమస్యను పరిష్కరించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారు. కంబాల చెరువు సుందరీకరణ పేరుతో నిర్వహించిన పనుల కారణంగా ఈ ప్రాంతంలో గతం కంటే ముంపు పెరిగిందని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికే రాజమహేంద్రవరంలో జరుగుతున్న అభివద్ధి పనుల పట్ల ప్రజల్లోనూ, వ్యాపారస్తులోనూ విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా పాలకులు, అధికార యంత్రాంగం అనాలోచిత నిర్ణయాలను పక్కన పెట్టి నగరంపై అవగాహన కల్గిన నిపుణులు, ఇతర ప్రముఖులతో సంప్రదింపులు చేయడంతోపాటు, అఖిలపక్షంతో చర్చించి నగరాన్ని కాపాడాలని పలువురు కోరుతున్నారు.

బాబును నమ్మితే కొండచిలువ నోట్లే తలపెట్టినట్లే

(మొదటి పేజీ తరువాయి)

సాగునీరు అందించామన్నారు. సిజిసి సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ కాకుండా జక్కంపూడి కుటుంబం గురించి మాట్లాడేటప్పుడు ఒకటికి రెండుసార్లు ఆలోచించి మాట్లాడాలన్నారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని బిజెపి ఎంపీ అభ్యర్థి పురంధేశ్వరికి హితవు పలికారు. ప్రజల కోసమే తమ కుటుంబం పనిచేస్తుందని ఆమె స్పష్టం చేశారు. రాజాను మరోసారి గెలిపించాలని కూటమి ఎత్తుగడలకు మోసపోవద్దని ఆమె కోరారు. డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మరోసారి వైసిపికి పట్టం కట్టాలన్నారు.

జోరుగా సామాజిక సమీకరణాలు

(మొదటి పేజీ తరువాయి)

గురి చేసేందుకు సిద్ధమయ్యారని ప్రచారం జరుగుతోంది.

అడగండి ఇస్తాం...

ఎన్నికల్లో గెలవడానికి అభ్యర్థులు రూ. కోట్లలో ఖర్చు చేయడానికి కూడా వెనుకాడటం లేదు. ఆయా సామాజిక వర్గాల పెద్దలతో చర్చించే క్రమంలో భారీగా డిమాండ్లు కూడా వస్తున్నట్లు సమాచారం. పలువురు తగిన మొత్తంలో సంఘాల నిర్వహణ ఖర్చులు అడుగుతుండడంతో పాటు వివిధ రకాల పనులు చేయాలని కోరుతున్నట్లు సమాచారం. గెలిచిన తర్వాత కమ్యూనిటీ హాళ్లు, కళ్యాణ మండపాల నిర్మాణాలు చేయించి ఇవ్వాలని కోరుతున్నారు. దీనిపై ఊ కొడుతున్న అభ్యర్థులు ఆత్మీయ సమావేశాలు పేరుతో జరుగుతున్న సభల్లో ఈ మేరకు హామీలను కూడా గుప్పిస్తున్నారు.

తాయిలాల ఎర

ఎన్నికల కమిషన్ చెప్పిన విధంగా ఖర్చులు చేయాలన్న నిబంధనలను అభ్యర్థులు పక్కన పెడుతున్నారు. భారీ మొత్తంలో సొమ్ములు మంచినీళ్లలా ఖర్చు పెడుతు న్నారు.సంఘాల వారీగా ఓటర్లను పరిగణనలోకి తీసుకుని డబ్బులు, మద్యం పంచుతున్నారు. ఇప్పటికే అన్ని నియోజకవర్గాల్లో విందులు, మద్యం పంపకాలు జోరుగా సాగుతున్నాయి. మరో వారం రోజులు మాత్రమే పోలింగ్ కు గడువు ఉండడంతో తాయిలాల ఎర చూపుతున్నారు. ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్ ఓటర్లలను ప్రధాన పార్టీలు కొనుగోలు చేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి. చివరి రెండు రోజులు మహిళలకు చీరలు, ఇతర వస్త్రాలు, భారీగా నగదును పంపిణీ చేసేందుకు అభ్యర్థులు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.

క్రైం వార్తలు

వేర్వేరు చోట్ల ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి - దేవరపల్లి

ఎస్ఇబి దేవరపల్లి స్టేషన్ పరిదిలోని దుద్దుకూరు గ్రామంలో 20 లీటర్ల నాటు సారాతో ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ చేశారు. అలాగే గోపాలపురం మండలం గోపాలపురం గ్రామంలో 10 మద్యం సీసాలతో ఒక మహిళను అరెస్ట్ చేశారు. ఈ దాడుల్లో సిఐ కెవి.స్వామి, ఎస్ఐ పి.సుధీర్ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని జొన్నాడ జాతీయ రహదారిపై నిర్వహిస్తున్న తనిఖీల్లో భాగంగా అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని మంగళవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ శ్రీనునాయక్, స్టాటిక్ సర్వ్యులేషన్ టీం ఇన్‌ఛార్జ్ కె.నాగేశ్వరరావు తెలిపిన వివరాలు ప్రకారం...రాజానగరం నుంచి అమలాపురం వైపుగా వెళ్తున్న ఒక కారులో రూ.15,600 విలువ గల 180 ఎంల్ సామర్థ్యంతో ఉన్న 104 మద్యం బాటిల్స్‌ను స్వాధీనపరుచుకున్నామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ సూర్యచంద్రరావు, సిఐఎస్ఎఫ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సారా విక్రేత అరెస్టు, రిమాండ్

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చొప్పెల్లకు చెందిన దంగేటి శ్రీను సారా అమ్ముతున్నట్లు వచ్చిన సమాచారంతో రైడ్ చేసి, పట్టుకుని శ్రీనుని అదుపులోకి తీసుకుని మంగళవారం పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే ముద్దాయిని స్థానిక కోర్టులో హాజరు పర్చగా రిమాండ్ విధించారని ఎస్ఐ శ్రీనునాయక్ తెలిపారు.

ప్రత్యేక అవసరాల బాలల సర్వే పరిశీలన



చిన్నారితో మాట్లాడుతున్న చామంతి నాగేశ్వరరావు

ప్రజాశక్తి - పెద్దాపురం, సామర్లకోట

పెద్దాపురం, సామర్లకోట మండలాల పరిధిలో ప్రత్యేక అవసరాల బాలల గుర్తింపు, అంగన్‌వాడీ కేంద్రాలలో 6 సంవత్సరాలు నిండిన బాలల సమాచార సేకరణ నిమిత్తం నిర్వహిస్తున్న సర్వేను మంగళవారం కాకినాడ జిల్లా సహిత విద్య కో-ఆర్డినేటర్, సిఎంఒ చామంతి నాగేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్దాపురంలోని మంగళవారపుపేటలో ఐఇఆర్‌పి నిర్వహిస్తున్న సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల పిల్లలకు సదరం సర్టిఫికెట్స్ వచ్చే విధంగా చూడాలన్నారు. ఆరు సంవత్సరాల వయసు నిండిన బాలలను 2024-25 విద్యా సంవత్సరంలో ప్రాథమిక పాఠశాలలో చేర్పించే సమాచారాన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భవిత, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మాటలు రాని పిల్లలను భవిత సెంటర్‌కు వచ్చే విధంగా వారి తల్లిదండ్రులలో అవగాహన పెంచాలన్నారు. వారికి స్పీచ్ తెరపి ఇవ్వాలన్నారు. ప్రతి మంగళవారం సమగ్ర శిక్షా ద్వారా ఉచితంగా అందిస్తున్న ఫిజియోథెరపీపై అవగాహన పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా సర్వే జరుగుతున్న తీరును ఎంఇఒ-2 పుల్లయ్య నాగేశ్వరరావుకు వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

లచ్చిరెడ్డిపాలెంలో జనసేన ప్రచారం

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని లచ్చిరెడ్డిపాలెం గ్రామంలో జనసేన, టిడిపి కుటమి నేతలు మంగళవారం ప్రచారం నిర్వహించారు. కూటమి మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందజేస్తూ కాకినాడ కూటమి ఎంపీ అభ్యర్థి ఉదయ్ శ్రీనివాస్, టిడిపి ప్రత్తిపాడు అభ్యర్థి వరుపుల సత్యప్రభకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కరుణ సుబ్రహ్మణ్యం, అల్లం బాబు, నాగు పాల్గొన్నారు.

వాతావరణంలో మార్పులతో ఉపశమనం

ప్రజాశక్తి - తాళ్లరేవు

గత కొద్ది రోజులుగా మండుటెండల వల్ల ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఆకాశం చల్లబడడంతో కాస్త ఉపశమనం కలిగింది. మంగళవారం తాళ్లరేవు మండలంలో పలుచోట్ల చిరుజల్లులు పడ్డాయి. అయితే అనుకోకుండా మేఘాలు కమ్ముకోవడంతో రైతాంగం కంగారు పడ్డారు. పలుచోట్ల ఎండకు ఆరబెట్టిన ధాన్యాన్ని పోగు చేయడానికి రైతులు పరుగులు తీసి రాశులపై బరకాలు కప్పారు. భారీ వర్షం పడకపోవడం తో రైతులు కాస్త ఊరట చెందారు.

వర్షంలోనూ వైసిపి శ్రేణుల ప్రచారం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం వడ్లమూరు, జి.రాగంపేట గ్రామాలలో మంగళవారం వైసిపి రాష్ట్ర కార్యదర్శి కంటే వీరరాఘవరావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వర్షంలో తడుస్తూ వైసిపి కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్, పెద్దాపురం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి దవులూరి దొరబాబులను గెలిపించాలని అభ్యర్తించారు. కృష్ణార్జున రావు, రాంబాబు, తాతీలు, బాబి, బోరబ్బాయి, పాల్గొన్నారు.

విద్యతోనే పేదరికం నిర్మూలన



విద్యార్థులను మెమోంటోలతో అభినందిస్తున్న నిర్వాహకులు

ప్రజాశక్తి - కోటనందూరు

విద్యతోనే పేదరిక నిర్మూలన, అభివృద్ధి సాధ్యపడుతుందని అల్లూరి సీతారామరాజు సేవా కమిటీ సభ్యులు అన్నారు. మంగళవారం నాడు అల్లూరి సీతారామరాజు 100వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో 2024 ఏడాదిలో 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన 36 మంది విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గొర్రెల శివరామకృష్ణ, ఒంటెద్దు రామలింగం, వాడపల్లి వెంకట రమణమ్మ మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థినీ, విద్యార్థులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. అల్లూరి సీతారామరాజు కృషి, పట్టుదల, ఏకాగ్రత, పోరాట స్ఫూర్తి నేటి తరం వారు అలవరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ ప్రతినిధి తాజుద్దీన్ బాబా, వెలగా వెంకటకృష్ణాజీ, మహర్షి రమణ, దాడి గోవిందరావు, కంఠంరెడ్డి సోమశేఖర్, బంటుపల్లి అచ్చారావు లక్కాకుల బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అల్లూరి శత వర్ధంతి



అల్లూరి చిత్రపటానికి నివాళులర్పిస్తునన మిత్ర మండలి సభ్యులు

ప్రజాశక్తి - పిఠాపురం

మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు శత వర్ధంతిని సహృదయ మిత్రమండలి ఆధ్వర్యంలో నిర్వహించారు. కొమ్మనాపల్లి అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ గజరావు సీతారామస్వామి, ఎం.మన్మధరావు, వి.సత్య నారాయణరెడ్డి పాల్గొని అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిహెచ్ ప్రత్యూష్ బాల సీతారామరాజు వేషధారణలో ఆకర్షించాడు. ఈ కార్యక్రమంలో సిహెచ్ సతీష్, టి.శ్రీనివాస్, కామరాజు, ఎన్.గంగబాబు, తాతారావు, పావని, వేణు, విద్యార్థులు పాల్గొన్నారు.

FORMAT C-1

(For Candidate to publish in News papers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011
(Public Interest Foundation & Other Vs Union of India & Anr.)

Name and address of candidate	: **Dadisetti Ramalingeswara Rao, S. Annavaram, village, Tuni Mandal, Kakinada Distrrict**
Name of Political Party (independent candidates should write " Independent" here)	: **Yuvajana Sramika Rythu Congress Party (YSRCP)**
* Name of Election	: **General Elections to Legislative Assembly, Andhra Pradesh State - 2024**
Name of Constituency	: **35- Tuni**

I **Dadisetti Rama Lingeswara Rao** (name of candidate), a candidate for the above mentoned election, declare for public information the following details about my criminal antecedents :

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of Case (s)	Section(s) of Acts concerned and breif description of offence(s)
1	Hon'ble Principal Junior Civil Judge Cum Judicial First class Magistrate, TUNI	Fir No. 288 / 2019 15.10.2019	Pending (Charge Sheet was filed and yet to be numbered) In the said Charge Sheet, the name of the candidate was not shown and mentioned that "Not Proved" against this candidate. No charges were framed.	Section 302 r/w 34 IPC . A Case of Murder of a Journalist who was murdered by some others with personal grudges.

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & dates(s) of order(s)	Description of offence(s) & punishment imposed		Maximum Punishment imposed
Nil	Nil	Nil	Nil	Nil

Sd/- **DADISETTI RAMALINGESWARA RAO**
35-TUNI ASSEMBLY CONSTITUENCY
ANDHRA PRADESH

మారిన ఎన్నికల ప్రచార సరళి

ఇంటింటా విస్తృత ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-మామిడికుదురు

పి.గన్నవరం నియోజకవర్గ వైసిపి అభ్యర్థి విప్పర్తి వేణుగోపాల్ మాకన్నపాలెం, ఆదుర్రుల్లో మంగళవారం ఇంటింటా వెళ్లి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. త్వరలో జరిగే ఎన్నికల్లో మళ్లీ వైసిపిని గెలిపించాలని ఓటర్లను కోరారు. జగన్ మళ్లీ సీఎం అయితేనే సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు అవుతాయని అన్నారు. ఈ ప్రచారంలో మాజీ ఎంఎల్ఎ పాముల రాజేశ్వరీదేవి, నగరం ఎఎంసి మాజీ ఛైర్మన్ జక్కంపూడి తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

కాట్రేనికోనలో పొన్నాడ..

కాట్రేనికోన: పంచాయతీ పరిధిలోని గ్రామాలలో వైసిపి ఎమ్.ఎల్.ఎ అభ్యర్థి పొన్నాడ వెంకట సతీష్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటి తిరుగుతూ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. త్వరలో జరిగే ఎన్నికలలో వైసిపికి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పితాని బాలకృష్ణ, ఎంపిపి పాలెపు లక్ష్మీ ధర్మారావు, జెడ్పిటిసి సభ్యుడు నేల కిషోర్, సర్పంచ్ గంటి వెంకట సుధాకర్, వైస్ ఎంపిపి సానబోయిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల గెలిపించాలని..

కొత్తపేట : కూటమి బలపరిచిన కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి బండారు సత్యానందరావు, అమలాపురం పార్లమెంట్ టిడిపి అభ్యర్థి గంటి హరీష్ మాధురాంటిడివి, బిజెపి, జనసేన పార్టీల శ్రేణులు కొత్తపేటలో ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు. కొత్తపేట 139వ బూత్ లో కమ్మిరెడ్డి పాలెం తాళమ్మ తల్లి గుడి వద్ద నుంచి మంగళవారం టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు ప్రచారం ప్రారంభించారు. వీధి వీధి తిరుగుతూ అభ్యర్థుల విజయానికి కృషి చేశారు. కార్యక్రమంలో బూసి విజయలక్ష్మి, బండారు సత్తిబాబు, దేవపాటి వెంకటేశ్వరరావు, బీర ఇస్సాక్, మిద్దె ఆదినారాయణ, గుబ్బల మూర్తి, మండేపూడి శ్రీను, బూసి వెంకటరమణ, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలతో పాటు మహిళలు పాల్గొన్నారు..

స్వతంత్ర అభ్యర్థి పరమట ప్రచారం

అమలాపురం(అల్లవరం): ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం అల్లవరం మండలం మొగళ్లమూరు గొడిలంక, గొడి, ఎంట్రికోన, దేవగుప్తం, పలు గ్రామంలో అమలాపురం నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి శ్యామ్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు వద్దకు వెళ్లి విజల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఇంటిపల్లి నాగబాబు, నాగపు రాంబాబు, గుత్తులకృష్ణ, తొత్తరముడి నాగేశ్వరరావు, యళ్ల భద్రరావు తదితరులు పాల్గొన్నారు

కూటమి అభ్యర్థుల విజయం కోసం..

తాళ్లపూడి : కూటమి బలపరిచిన కొవ్వూరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావును, రాజమహేంద్రవరం బిజెపి ఎంపీ అభ్యర్థి దగ్గుపాటి పురందరీశ్వరిల విజయాన్ని ఆకాంక్షిస్తూ మంగళవారం తాళ్లపూడి మండలంలోని మలకపల్లి గ్రామంలో సమావేశాలు టిడిపి సీనియర్ నాయకులు పెండ్యాల అచ్చిబాబు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అచ్చిబాబు మాట్లాడుతూ అభివృద్ధితోపాటు అన్ని రంగాల్లోనూ వెనుకబడిన ఆంధ్రప్రదేశ్ తిరిగి పుంజుకోవాలంటే రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. అచ్చిబాబు వెంట దిసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి స్థానిక నాయకులు మద్దిపాటి ప్రకాశం ఉప సర్పంచ్ రామారావు తదితరులు ఉన్నారు.

వైసిపిలో చేరిక

నిడదవోలు: నిడదవోలు ఎంఎల్ఎ జి.శ్రీనివాస నాయుడు, ఛైర్మన్ భూపతి ఆది బాబు సమక్షంలో రంగా సత్య కృష్ణ (రంగబాబు) మంగళవారం వైసిపిలో చేరారు. వారికి వైసిపి తరపున సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పువ్వల రతి దేవి, నిడదవోలు పట్టణ వైసిపి సెక్రటరీ గాజుల రంగారావు, నంగాలమ్మ గుడి ఛైర్మన్ వంగా నాగేశ్వరావు, మరియు పట్టణ నాయకులు పాల్గొన్నారు .

స్మార్ట్‌గా ఓటర్లకు చేరువ

ప్రజాశక్తి-రాజోలు

ఎన్నికలంటే పార్టీలు, అభ్యర్థుల పాటలతో బస్తీలు మార్మోగేవి. కార్యకర్తలు, అభిమానులు పార్టీ జెండాలు, కండువాలతో పెద్దఎత్తున ఇంటింటా ప్రచారం నిర్వహించేవారు. అభ్యర్థి వెంట భారీ సంఖ్యలో కార్యకర్తలు వెళ్లేవారు. ప్రస్తుత ధోరణి ఇందుకు పూర్తి భిన్నంగా ఉంది. ప్రచారంలో సోషల్ మీడియా కీలకంగా మారింది. నామినేషన్ల వేసేటప్పుడు, బహిరంగ సభలకు మాత్రమే జన సమీకరణ చేస్తున్నారు. ఎక్కువగా సామాజిక మాధ్యమాలు, ఫోన్ కాల్స్ ద్వారా ఓటర్లకు చేరువ అవుతున్నారు. ఓ వైపు ఎండతాకిడి, మరోవైపు ఖర్చుల దృష్ట్యా ఇంటింటా ప్రచారానికి ఎక్కువగా ఆసక్తి చూపించడం లేదు.

సోషల్ మీడియా విభాగాల ఏర్పాటు

స్మార్ట్‌ఫోన్ల వినియోగం విపరీతంగా పెరిగింది. డేటా సైతం తక్కువ ధరకే లభిస్తోంది. యువత ఉదయం లేచింది మొదలు ఏదో ఒక సోషల్ మీడియాలో కంటెంట్ చూస్తున్నారు. దీంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు స్మార్ట్ ప్రచారానికి మొగ్గు చూపుతున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా సోషల్ మీడియా విభాగాలు ఏర్పాటు చేసుకున్నారు. నిత్యం అభ్యర్థుల వెంట వ్యక్తిగత వీడియో గ్రాఫర్లు, ఫొటోగ్రాఫర్లు ఉంటున్నారు. సమావేశాలు, ఇంటింటా ప్రచారాల్లో చిత్రీకరించిన వీడియోలు, చిత్రాలను సోషల్ మీడియా విభాగం ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఎక్స్, యూట్యూబ్‌ల్లో అప్‌లోడ్ చేయడంతోపాటు మీడియా, కమ్యూనిటీ, పార్టీ వాట్సప్ గ్రూప్‌ల్లో షేర్ చేస్తున్నారు. మరికొందరు సంక్షిప్త సందేశాలు, వాయిస్ కాల్స్ విధానాన్ని ఎంచుకుంటున్నారు. అభ్యర్థులు ఉదయం వాకర్స్‌తో ముచ్చటిస్తున్నారు. గేటెడ్ కమ్యూనిటీలు, సామాజిక వర్గాల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు.

ఆచితూచి అడుగులు

ఇందుకోసం డబ్బులతో పాటు భోజనం, మద్యం వంటివి పంపిణీ చేసి జన సమీకరణ చేసేవారు. ఫలితంగా అభ్యర్థుల ఖర్చు భారంగా మారేది. ఎండలు మండిపోతుండటంతో ఇంటింటా ప్రచారానికి వచ్చేందుకు రోజు కూలీలు ఆసక్తి చూపకపోవడంతో నేతలు ఆచితూచి అడుగులు వేస్తున్నారు.



'కూటమి' ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

ముమ్మిడివరం టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు

ప్రజాశక్తి -కాట్రేనికోన

త్వరలో జరగనున్న ఎన్నికల్లో కూటమి ప్రభుత్వాన్ని తెచ్చుకోవడం ద్వారా రాష్ట్ర అభివృద్ధితోపాటు, నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందని కూటమి బలపరిచిన ముమ్మిడివరం నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు(బుచ్చిరాజు) పేర్కొన్నారు. ముమ్మిడివరం నియోజకవర్గంలోని చెయ్యేరు గ్రామంలో మంగళవారం ఎంఎల్ఎ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా సుబ్బరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలనను అంతమొందించేందుకు ఈనెల 13న జరగబోయే ఎన్నికల్లో కూటమికి ఓటువేసి అఖండ మెజార్టీతో నెగ్గించాలని సుబ్బరాజు కోరారు. ఒకప్పుడు ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, సిసి డ్రైయిన్లు నిర్మాణాలు చేపట్టామన్నారు. కానీ గడచిన అయిదేళ్ల వైసిపి పాలనలో అభివృద్ధి అనేదే లేకుండా పోయిందని విమర్శించారు. అభివృద్ధి గురించి మాట్లాడుతుంటే సంక్షేమం ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటున్న వైసిపి పాలకులు సంక్షేమం ముసుగులో నిత్యావసర ధరలు విపరీతంగా పెంచి ఇచ్చినట్లే ఇచ్చి ఏవిధంగా దోచుకుంటున్నారో ప్రజలు గమనిస్తున్నారన్నారు. మద్యపాన నిషేధం చేస్తానని నమ్మబలికి నకిలీ మద్యంను ప్రభుత్వ దుకాణాల్లోనే అధిక రేట్లకు అమ్మి పేదల ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా కూడా నడ్డి విరుస్తున్న ఈ అరాచక ముఖ్యమంత్రిని గద్దెదింపేందుకు అంతా ముందుకు కదలాలన్నారు. ముమ్మిడివరం నియోజకవర్గంలో శివారు ప్రాంతాల్లో ప్రజలు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలో అన్ని సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. పిలిస్తే పలికే నాయకత్వాన్ని ఎన్నుకోవాలని, ఎవ్వరు ఏ ఆపదలో ఉన్నా ముందుకు వచ్చానని గుర్తుచేశారు. గ్రామం అభివృద్ధి చెందాలి అంటే మళ్లీ నన్ను తిరిగి ఎంఎల్ఎగా గెలిపించి శాసన సభకు పంపాలన్నారు. అలాగే టిడిపి ఎప్పుడూ బిసి లకు పెద్ద పీట వేస్తుందన్నారు. అందుకే బిసి లకు రక్షణ చట్టం, 50 సంవత్సరాలకే పెన్షన్ అలాగే పెన్షన్ నెలకు రూ.4 వేలు పెంచిన ఏకైక ప్రభుత్వం మన ప్రభుత్వం అన్నారు. సిఎం జగన్ పాలనలో బిసి కార్పోరేషన్ ను ఉత్సవ విగ్రహంగా చేశారని మండిపడ్డారు. కేవలం కార్పోరేషన్ పదవులు ఇచ్చి దానికి ఎటువంటి నిధులు సమకూర్చని ఈ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలన్నారు. వైసిపి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి అనేదే లేకుండా కనుమరుగైన పరిస్థితి కనిపిస్తోందన్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా సుబ్బరాజుకు గ్రామంలో ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెల్లి సురేష్, నడింపల్లి సుబ్బరాజు, నాగిడి నాగేశ్వరావు, సుధా బాబూరావు, నాగు, సలాది నానాజీ, కాయల బలరాం నాయుడు, దాట్ల పవన్, గిడ్డి చంటి, టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



చెయ్యేరులో ఎన్నికల ప్రచారం చేస్తున్న దాట్ల సుబ్బరాజు

దుర్గేష్‌కు మద్దతుగా నటుడు శివకృష్ణ ప్రచారం

ఉండ్రాజవరం: కూటమి బలపరిచిన నిడదవోలు నియోజకవర్గ జనసేనపార్టీ అభ్యర్థి కందుల దుర్గేష్ ను గెలిపించాలని సీనియర్ సినీ నటుడు శివకృష్ణ ఓటర్లను కోరారు. మంగళవారం మండలంలోని పసలపూడి లో మాజీ ఎంఎల్ఎ బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొని ప్రజలతో మాట్లాడారు. తన కుటుంబానికి అత్యంత ఆప్తుడు దుర్గేష్ గెలుపు నియోజకవర్గానికి అత్యంత అవసరమన్నారు. దుర్గేష్ కు భారీ మెజార్టీ అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు సింహాద్రి రామకృష్ణ, గ్రామ టిడిపి, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

24వ వార్డులో దుర్గేష్‌కు మద్దతుగా మేనల్లుడు ఇంటింటా..

నిడదవోలు: నిడదవోలు నియోజకవర్గం, నిడదవోలు పట్టణ 24వ వార్డులో కూటమి బలపరిచిన నిడదవోలు నియోజకవర్గ జనసేన పార్టీ అభ్యర్థి కందుల దుర్గేష్‌కు మద్దతుగా ఆయన మేనల్లుడు ఆంజాల కృష్ణ చైతన్య ఇంటింటా మేనిఫెస్టో పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. కమలం గుర్తుపై ఓటు వేసి కూటమి బలపరిచిన రాజమహేంద్రవరం బిజెపి ఎంపీ అభ్యర్థి దగ్గుపాటి పురందరీశ్వరిని, అలాగే గాజు గ్లాస్ గుర్తు పై ఓటేసి కందుల దుర్గేష్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి తిరిగారు ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు రంగ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి-కొత్తపేట

కూటమి బలపరిచిన కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి బండారు సత్యానందరావు, అమలాపురం పార్లమెంట్ టిడిపి అభ్యర్థి గంటి హరీష్ మాధూర్ సమక్షంలో రావులపాలెం మండలం దేవరపల్లి గ్రామంలో చెల్లిరేవు నుంచి వైసిపిని వీడి పలువురు టిడిపిలో మంగళవారం చేరారు. చిట్టూరి శ్రీనివాస్ తో పాటు పది కుటుంబాలు వారు పార్టీలోకి చేరడంతో వారికి బండారు సత్యానందరావు, గంటి హరీష్ మాధూర్ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో గుత్తుల పట్టాభిరామారావు, ఆకుల రామకృష్ణ, రాచకొండ శ్రీను, గుబ్బల వెంకటరమణ, కేతా శ్రీను, గంధం ఆంజనేయులు, చిట్టూరి తాతాజీ, సానబోయిన సూరిబాబు, సానబోయిన గోవిందు తదితరులు పాల్గొన్నారు. **గోకవరం** మండల కేంద్రమైన గోకవరంలో పలువురు వైసిపిని వీడి మంగళవారం టిడిపిలో చేరారు. వీరికి మంగళవారం టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ సమక్షంలో దళిత ఉనుకూరి యేసు రత్నం, బిసి నాయకులు పిఎసిఎస్ ఛైర్మన్ కణితి శ్రీనివాస్, బోను శ్రీనివాస్ మాజీ వార్డ్ సభ్యులు మేకా శ్రీను, హంసబర్తుల గోవిందు, తణుకు దుర్గారావు, తదితరులను పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో దాసరి తమ్మన్న దొర, క్లస్టర్ ఇంచార్జిలు కన్నబాబు, అడపా భరత్ కుమార్, దాసరి సతీష్ బాబు, బద్దిరెడ్డి మెహర్ బాబా సతీష్ పాల్గొన్నారు.

గ్రామాల్లో చిట్టిబాబు ప్రచారం

ప్రజాశక్తి-అంబాజీపేట

అంబాజీపేట కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు నెల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో మంగళవారం పి.గన్నవరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిట్టిబాబు పసుపల్లి, వక్కలంక, పుల్లేటికుర్రు, మొసలపల్లి, కె.పెదపూడి, గంగలకుర్రు, ఇసుకపూడి, చిరతపూడి నందంపూడి, వాకలగరువు గ్రామాల్లో బైకులతో ఎన్నికల ప్రచార ర్యాలీ నిర్వహించారు. చిట్టిబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో ఆదరణ పెరిగిందన్నారు. సిట్టింగ్ ఎంఎల్ఎగా గ్రామ మండల పరిధిలో న్నో అభివృద్ధి పనులు పూర్తి కావడానికి పి.గన్నవరం అభ్యర్థి గా తనను, అమలాపురం పార్లమెంటు అభ్యర్థిగా జంగా గౌతమ్ లకు హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎపిసిసి జనరల్ సెక్రెటరీ మహమ్మద్ ఆరిఫ్, ఎపిసిసి వైస్ ప్రెసిడెంట్ ముషిని రామకృష్ణారావు, నాగవరపు నాగరాజు, నేతల నాగరాజు, గన్నవరం మండల్ కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టాల రామ జోగేశ్వరరావు, అదుర్తి నారాయణ మూర్తి, ఆర్యా శ్రీను,బొంతు రాజేంద్రప్రసాద తదితరులు పాల్గొన్నారు.

గోకవరంలో వైసిపి నాయకుల ప్రచారం ..

గోకవరం : వైసిపి నాయకులు బత్తుల నానాజీ, మందపాటి సతీష్ కుమార్ మంగళవారం ఆధ్వర్యంలో గడప గడపకూ ప్రచారం నిర్వహించారు. జగ్గంపేట నియోజకవర్గం వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తోట నరసింహం, వైసిపి కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమల శెట్టి సునీల్‌ను గెలిపించేందుకు ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో వరసాల ప్రసాద్, దాసరి చిన బాబు, సుంకర రమణ, నరాల శెట్టి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

విప్లవవీరుడు అల్లూరికి ఘన నివాళి

స్వాతంత్ర్యసమరయోధుడు, విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు 100వ వర్ధ:తిని జిల్లాలోని పలు ప్రాంతాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ప్రజాశక్తి -యంత్రాంగం

ఏలేశ్వరం స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామారాజు 100వ వర్ధంతి సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. స్థానిక వైఆర్‌సి క్వార్టర్స్, బద్రవరం గ్రామాల్లో ఆయన విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు మాట్లాడుతూ అల్లూరి త్యాగాలు మరువలేనివి అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిల్ల రాంబాబు, వెమగిరి దొంగబాబు, రౌతు సత్యనారాయణ, తెలుగింటి తాత, పెద్దపాటి గుర్రాయమ్మ, రాజులమ్మ, దమర సింగ్ రాఘవ, పల్లా వెంకటలక్ష్మి పాల్గొన్నారు. **కాకినాడ రూరల్...** మండలంలోని అల్లూరి సీతారామ రాజు కాలనీ, తూరంగి ప్రాంతాల్లో అల్లూరి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. సినీ నిర్మాత పిడిఆర్ .ప్రసాద్ రెడ్డి అల్లూరి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఆర్ కాలనీ అభివృద్ధి కమిటీ కన్వీనర్ చింతపల్లి అజయ్ కుమార్, జోగా అప్పారావు, వై.రాంబాబు, చిట్టిమేను ప్రసాద్, భవానీ, దమ్ము వరాలు, మంగ, వేపాడ శ్రీనువాసు, కణితి నరసింహామూర్తి, జయ పాల్గొన్నారు. అలాగే అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో అల్లూరి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ విశ్రాంతి అధికారి చింతపల్లి సుబ్బారావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్నప్రసాద్, రాజా, సత్యనారాయణ చౌదరి పాల్గొన్నారు.

పెద్దాపురంలో...

ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, పిఎన్ఎంల ఆధ్వర్యంలో అల్లూరి వర్ధంతి కార్యక్రమం జరిగింది. స్థానిక వరహాలయ్యపేటలోని అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రొంగల అరుణ్‌కుమార్, అమృత, డివైఎఫ్ఐ నాయకులు వై రమేష్, నరసింహమూర్తి, పిఎన్ఎం నాయకులు డి.కృష్ణ, ఆర్.వీర్రాజు, డి.సత్యనారాయణ, ఎం.రాంబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆనూరు గ్రామంలో రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సిఎస్ జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, మడికి సత్యం, పైడిమల్ల నాగరాజు, పైడిమల్ల సూరిబాబు, అప్పారావు, లక్ష్మి, సత్యవతి, ఏసియా పాల్గొన్నారు.



ఏలేశ్వరంలో అల్లూరి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకుడు సోమరాజు



కాకినాడ రూరల్‌లో అల్లూరికి నివాళులర్పిస్తున్న ప్రసాద్‌రెడ్డి, అజేయ్‌కుమార్

వర్షంతో సేదదీరిన ప్రజలు

-ముంపునకు గురియైన పలు ప్రాంతాలు

ప్రజాశక్తి - యంత్రాంగం

సామర్లకోట పట్టణ, మండలాల్లో మంగళవారం భారీ వర్షం కురిసింది. దీంతో కొద్ది రోజులుగా ఎండ తీవ్రతను భరించలేకుండా ఇబ్బంది పడుతున్న ప్రజలు ఒక్కసారిగా సేదదీరారు. అల్ప ద్రోణి ప్రభావంతో మంగళ వారం ఉదయం 11:30 గంటల నుంచి ఒంటి గంట వరకు, తిరిగి మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు ఎడతెరిపి లేకుండా కుండపోతగా కారు మేఘాలు కమ్మి భారీ వర్షం కురియడంతో రోడ్లన్నీ జలమయమాయ్యాయి. చల్లని వాతావరణం కోసం రోజులు తరబడి ఎదురు చూస్తున్న ప్రజలు ఇలా భారీ వర్షం పడటంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ భారీ వర్షంతో నేల చల్లబడి వేసవి తాపం కొంతమేర తగ్గే అవకాశం ఉంటుందని ప్రజలు ఆశిస్తున్నారు. సామర్లకోటలో భారీ వర్షం కారణంగా పలు రహదా రులు జలమయం అయ్యాయి. సుమారు 30 మిల్లీమీటర్ల వర్ష పాతం కురిసింది. సామర్లకోట ఆర్‌టిసి బస్టాండ్‌లో వర్షం కారణం గా డ్రెయిన్లు పొంగి మురుగు జలాలు కాంప్లెక్స్‌లోకి రావడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గుర య్యారు. స్టేషన్ సెంటర్, రథం సెంటర్‌లో వర్షపు జాలాలు నిలిచి ఉండిపోగా ప్రజలు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కాగా ఈ అకాల భారీ వర్షం వలన మినప, పెసర రైతులు మినహా మామిడి పంటకు ఎలాంటి నష్టం లేదని వ్యవసాయ అధికారులు తెలిపారు. ఏమైనా మండు టెండల్లో భారీ వర్షం పడి పర్యావారణాన్ని చల్ల పరచగా ప్రజలు కొంత ఉపశమనం పొందారు.



సామర్లకోటలో లోతట్టు ప్రాంతాలు జలమయం



అన్నవరం రత్నగిరి మెట్లపై జాలువారుతున్న వర్షపు నీరు

పెద్దాపురంలో...

గత కొన్ని వారాలుగా వేసవి ఎండలతో అవస్థలు పడుతున్న ప్రజలు ఒకేసారి వాతావరణం చల్లబడటంతో సేదదీరారు. వర్షపు నీటికి కొన్ని వీధులు జలమయంగా మారాయి. ముఖ్యంగా వెంకటేశ్వర స్వామి గుడి సమీపంలో మహారాణి సత్రంకు వెళ్లే రహదారిలోని మురుగుకాలువల్లో పూడిక వర్షపు నీటితో రోడ్లపైకి రావడంతో దుర్వాసన వెదజల్లుతోంది.

అన్నవరంలో..

ఎండవేడిమితో అల్లాడుతున్న ప్రజలకు మంగళవారం ఒక్కసారిగా వచ్చిన వర్షంతో ప్రజలు ఉపసమనం పొందారు. అన్నవరంలో మంగళవారం కురిసిన వర్షంతో సత్యదేవుని మెట్ల మార్గంలో కెరటాల మాదిరిగా వర్షపు నీరు రావడంతో కొండ దిగువ రహదారి జలమలమైంది.



బాధితులకు చెక్కులు అందిస్తున్న దాతలు

కౌలు రైతులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - తాళ్లరేవు

అగ్నిప్రమాదంలో ధాన్యంను కోల్పోయిన బాధిత కౌలు రైతులకు పి.మల్లవరం పంచాయతీ మాజీ సర్పంచ్ కుడుపూడి శివన్నారాయణ బృందం ఆర్థిక సాయాన్ని అందించింది. మండలంలోని పటవల గ్రామానికి చెందిన మేడిశెట్టి రాంబాబు, మేడిశెట్టి భాస్కర్, కోట మాణిక్యంలకు చెందిన 6 ఎకరాల 10 సెంట్లు భూమిలో పండిన ధాన్యం రాశులు ఆదివారం అర్ధరాత్రి దగ్ధమయ్యాయి. ఈ సమాచారాన్ని తెలుసుకున్న శివన్నారాయణ తన స్నేహితులతో కలిసి మంగళవారం బాధిత రైతులను కలిశారు. అలాగే కడియాల అప్పారావుకు చెందిన చేపల చెరువులో గుర్తు తెలియని దుండగులు విషం కలపడంతో చేపల పంట నాశనం అయ్యింది. ఈ నేపథ్యంలోనే బాధితులందరికీ కలిపి రూ.80 వేలను శివన్నారాయణ అందించారు. ఈ సందర్భంగా శివన్నారాయణ మాట్లాడుతూ పటవల పంచాయతీలో ఇటువంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని తెలిపారు. రైతాంగాన్ని ఆదుకోవాల నే సంకల్పంతో పలువురుని సంప్రదించగా భూపతిరాజు బుల్లిరాజు, వేగేశ్న భాస్కర రాజు, కాట్నం సత్తిబాబు, వర్మ, నడింపల్లి వినోద్, బోనం శ్రీను, భజన సత్తిబాబు, వాసంశెట్టి గోవిందులతో కలిసి ఈ ఆర్థిక సాయాన్ని అందించినట్లు తెలిపారు. కౌలు రైతులు మేడిశెట్టి రాంబాబుకు రూ.35 వేలు, మేడిశెట్టి భాస్కర్‌కు రూ. 15 వేలు, కోట మాణిక్యం రూ.10 వేలు, కడియాల అప్పారావు రూ.25 వేలు చెక్కుల రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాయుడు సునీత, పటవల మాజీ సర్పంచ్ కాల సూరిబాబు, న్యాయవాది యడ్ల కుటుంబరావు, కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి వళ్ళు రాజుబాబు, టిడిపి నాయకులు రాయుడు గంగాధర్, కొత్తూరు కాశీశ్వరుడు, గాజుల విష్ణుచక్రం, దంగేటి అప్పన్న, మేడిశెట్టి గోపాలకృష్ణ, మల్లాడి వరదరాజు తదితరులు పాల్గొన్నారు.

వినోదం, వికాసం, విజ్ఞానం కోసమే సమ్మర్ క్యాంప్

ప్రజాశక్తి - పెద్దాపురం

పిల్లల్లో వినోదంతోపాటు వికాసం, విజ్ఞానం పెంపొందించేందుకు సమ్మర్ క్యాంపు నిర్వహించబడుతుందని మహారాణి కలశాల అధ్యాపకులు గంగాధరుడు, యుటిఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి జి.ప్రభాకర వర్మ అన్నారు. పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో మంగళవారం సమ్మర్ క్యాంపు ప్రారంభమైంది. పిసిసి గౌరవాధ్యక్షులు బుద్దా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో వారు మాట్లాడుతూ సమ్మర్ క్యాంపు ప్రారంభించి ప్రసంగించారు. వేసవి సెలవులలో బాలలను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దటంలో సమ్మర్ క్యాంపు ఎంతో దోహదపడుతుందన్నారు. బుద్దా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సమ్మర్ క్యాంపులో ఉదయం కరాటే, సాయంత్రం డ్రాయింగ్, మ్యాథ్స్, స్పోకెన్ ఇంగ్లీష్, సైన్స్ ప్రయోగాలు వంటి అనేక అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇస్తారన్నారు. ఈ సభలో నక్షత్ర డెంటల్ హాస్పిటల్ డాక్టర్ జామి శిరీష, జెవివి నాయకులు బి.అనంతరావు, రవి వర్మ, మన పెద్దాపురం ఫేస్‌బుక్ అడ్మిన్ పెద్దిరెడ్డి నరేష్, మిషన్ అన్నపూర్ణ సహాయ నిధి వ్యవస్థాపకులు దేవత రాజేష్‌కుమార్, సమ్మర్ క్యాంపు అధ్యక్ష, కార్యదర్శులు కూనిరెడ్డి అరుణ, రొంగల అరుణ్, మంజుల, అమృత, నమ్రత, పూజిత, ఐశ్వర్య, సాయి, బంగారం తదితరులు పాల్గొన్నారు. సమ్మర్ క్యాంపు నిర్వహణకు అవసరమైన మెటీరియల్‌ను ముక్తార్ అలీ, మిషన్ అన్నపూర్ణ సహాయ నిధి నుంచి అందజేశారు. ఈ సభా కార్యక్రమానికి ముందు అల్లూరి వర్ధంతి సందర్భంగా అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



సమ్మర్ క్యాంపు ప్రారంభ సభలో మాట్లాడుతున్న ప్రభాకర వర్మ



సామర్లకోటలో అధికారికి వినతిపత్రం ఇస్తున్న టిడిపి నాయకులు

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేయాలంటూ వినతి

ప్రజాశక్తి - సామర్లకోట, తాళ్లరేవు

వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయాలని సామర్లకోటకు చెందిన టిడిపి, జనసేన నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సామర్లకోట తహశీల్దార్ కార్యాలయంలో టిడిపి నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు అడబాల కుమారస్వామి, కార్యదర్శి బడుగు శ్రీకాంత్, కౌన్సిలర్ బలుసు వాసు, నాయకులు నిమ్మకాయల కిరణ్, పడాల వీరబాబు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే తాళ్లరేవులో టిడిపి, జనసేన నాయకులు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను ఉపసంహరించాలని తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ధూలిపూడి బాబి, మందల గంగ సూర్యనారాయణ, టేకుమూడి లక్ష్మణరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రోళ్ళ చక్రవర్తి, పిల్లి సత్తిబాబు, వాసంశెట్టి శ్రీనివాసరావు, గంజా సూరిబాబు పాల్గొన్నారు.



జాబ్‌మేళాలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న నిర్వాహకులు

విఎస్‌ఎల్ కళాశాలలో జాబ్ మేళా

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

స్థానిక సర్పవరం జంక్షన్‌లో గల విఎస్‌ఎల్ డిగ్రీ కళాశాలలో వికాస సంస్థ సూచనల మేరకు వివిధ కంపెనీలు జాబ్ మేళా నిర్వహించాయి. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ జివి.రమణ మాట్లాడుతూ తమ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించడం చాలా సంతోషదాయకమన్నారు. రమణయ్యపేట మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ విఎస్‌ఎల్ డిగ్రీ కళాశాల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం జాబ్ మేళా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉపాధి అవకాశాలు పొందిన యువతీ యువకులు నైపుణ్యాన్ని పెంచుకుని ఆర్థిక అభివృద్ధి సాధించాలని అన్నారు. ఐసిఐసిఐ బ్యాంకు ప్రతినిధి ప్రసాద్ మాట్లాడుతూ తమ బ్యాంకులో తాత్కాలికంగా కాకుండా శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ రాఘవరావు అధ్యక్షతన జరిగిన ఈ జాబ్ మేళా కార్యక్రమంలో వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు పవన్ కుమార్, ఎ.రాంబాబు, వి.రాజారమేష్, ఎ.శివరామకృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న సినీ నటుడు గౌతమ్ రెడ్డి

వైసిపిని గెలిపించాలి

ప్రజాశక్తి - సామర్లకోట

ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను గెలిపించాలని సినీ హాస్యనటుడు గౌతమ్ రాజు కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సామర్లకోట వచ్చిన ఆయన వైసిపి నాయకుడు డాక్టర్ గోరకపూడి చిన్నయ్యదొరను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం మరింత సుభిక్షంగా ఉండాలంటే రానున్న ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు అడబాల వీరభద్రరావు, ప్రత్తి శ్రీనివాస్, భైరవ ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.



ఫ్లాగ్ మార్చ్‌లో నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

పెద్దాపురంలో ఫ్లాగ్ మార్చ్

ప్రజాశక్తి - పెద్దాపురం

ఈనెల 13 వ తేదీన జరగబోయే పోలింగ్ నేపథ్యంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు మంగళవారం రాత్రి ఎస్ఐ వి.సురేష్ ఆధ్వర్యంలో పట్టణంలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. మున్సిపల్ సెంటర్ నుంచి ప్రారంభమైన ఈ ఫ్లాగ్ మార్చ్ వినాయకుని గుడి సెంటర్, ఆంజనేయ స్వామి గుడి సెంటర్, డైలీ మార్కెట్ సెంటర్, వెంకటేశ్వర స్వామి గుడి సెంటర్ మీదుగా దర్గా సెంటర్ వరకు కొనసాగింది.



సంజీవయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నిర్వహకులు

నిస్వార్థనేత దామోదరం సంజీవయ్య

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా, నిజాయితీగా పని చేసి మన రాష్ట్రానికి దామోదరం సంజీవయ్య వన్నె తెచ్చారని రమణయ్యపేట మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ అన్నారు. బోటు క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో సంజీవయ్య వర్ధంతి ఘనంగా జరిగింది. 38 ఏళ్ల వయసులో రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పరిపాలనలో పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టారని అన్నారు. వితంతువులు, వృద్ధులకు పెన్షన్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు కూడా పెన్షన్ సౌకర్యాన్ని ఆయన కల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి సుబ్బారావు, రాజా పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న దొరబాబు

వైసిపికి మద్దతుగా పలువురు ఎన్ఆర్ఐల ప్రచారం

ప్రజాశక్తి - సామర్లకోట

రాష్ట్రంలో వైసిపికి మద్దతుగా పలువురు ప్రవాసాంధ్రులు ప్రచారం చేస్తున్నారని వైసిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి దవులూరి దొరబాబు, ఎన్ఆర్ఐ బృంద ప్రతినిధులు తెలిపారు. మంగళవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దొరబాబుతోపాటు, యూరప్ కన్వీనర్ యల్లాప్రగడ కార్తిక్, ప్రవాసాంధ్రులు కృష్ణారెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో విద్య, ఆరోగ్యం విషయంలో జగన్ ఎనలేని కృషి చేశారన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో సౌకర్యాలను అమెరికా తరహాలో ఉన్నాయన్నారు. పలువురు ప్రవాశాంధ్రులు పెద్దఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రైతుల కోసమే అత్యంత ప్రతిష్టాత్మకంగా జగన్ అమలు చేస్తున్నట్లు చెప్పారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై చంద్రబాబు చేస్తున్న దుష్ప్రచారాన్ని రైతులు నమ్మవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవసాంధ్రులు బ్రహ్మారెడ్డి, కిషోర్ యాదవ్, సారధిరెడ్డి, కృపా సాగర్ మురళీకష్ణ పాల్గొన్నారు.

అనుమతి లేకుండా వాల్ స్టిక్కర్ ప్రచారం

-మర్రిపాకలో ఇరు పార్టీల మధ్య ఘర్షణ
-శ్రేణులను చెదరగొట్టిన పోలీసులు

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని మర్రిపాక గ్రామంలో మంగళవారం అనుమతి లేకుండా వైసిపి నాయకులు వాల్ స్టిక్కర్ ప్రచారాన్ని చేపట్టారు. వైసిపి ప్రచారాన్ని టిడిపి నాయకులు సచివాలయ సిబ్బందికి ఫిర్యాదు చేశారు. వైసిపి ప్రచారాన్ని సచివాలయం సిబ్బంది అడ్డుకున్నారు. ఇంటింటికీ అంటిస్తున్న స్టిక్కర్లను సిబ్బంది తొలగించారు. దీంతో వైసిపి నాయకులకు సిబ్బందికీ తీవ్ర వాగ్వాదం జరిగింది. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా గోడలకు స్టిక్కర్లు అంటించరాదని సిబ్బంది చెప్పారు. అదేసమయంలో టిడిపి నాయకులు సంఘటన ప్రాంతానికి రావడంతో ఇరు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మధ్య ఘర్షణ వాతావరణం నెలకుంది. సమాచారం అందుకున్న జగ్గంపేట సిఐ లక్ష్మణరావు, ఎస్ఐ నాగార్జునరాజు సిబ్బందితో గ్రామానికి చేరుకుని ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలను చెదరగొట్టారు. దీనిపై జగ్గంపేట నియోజకవర్గ ఎన్నికల అధికారి శ్రీనివాసరావు ను వివరణ కోరగా వైసిపి పంపిణి చేస్తున్న స్టిక్కర్లకు అనుమతులు లేకపోవడంతో సచివాలయ సిబ్బంది అడ్డుకోవడం జరిగిందన్నారు. కలెక్టర్ నుంచి అనుమతులు తెచ్చుకోవాల్సివుందన్నారు.



సచివాలయం వద్ద ఘర్షణ పడుతున్న నాయకులు

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ జయంద్ర నగర్లోని డీమర్ట్ ఎదురుగా ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ చలివేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. రోజురోజుకి వేసవి తాపం పెరిగిపోతుండటంతో అధిక ఎండలు దృష్టిలో ఉంచుకుని ఈ మజ్జిగ చలి వేంద్రంను ఏర్పాటు చేసినట్లు ఆసరా ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ దాసరి కేదారి తెలిపారు. నెల రోజులపాటు ప్రజలకు ఉచితంగా చల్లని మజ్జిగను పంపిణి చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వనిత, రాజీ, వెంకటి, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.



మజ్జిగను పంపిణీ చేస్తున్న నిర్వాహకులు



1,476 మంది ఓటు హక్కు వినియోగం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక లూథరన్ హైస్కూల్లో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలో మూడు రోజులలో 1476 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని రిటర్నింగ్ అధికారి జె.సీతారామారావు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో 1825 మంది ఓటర్లు పోస్టల్ బ్యాలెట్‌కు నమోదు కాగా వీరిలో 1476 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. అలాగే ఇతర జిల్లాల్లో ఉద్యోగాలు చేస్తున్న ఉద్యోగులకు ఫారం-12 ద్వారా 7, 8 తేదీల్లో తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేసామన్నారు. ఈ అవకాశాన్ని పోలింగ్‌లో పాల్గొనే ఉద్యోగులంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.



ఓటర్లకు నమస్కరిస్తున్న చినరాజప్ప

ఆర్‌బి.పట్నంలో చినరాజప్ప ప్రచారం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని రాయభూపాలపట్నంలో మంగళవారం టిడిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి, సిట్టింగ్ ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మన్యం ప్రసన్న, సానిపిని సురేష్, పెనుమర్తి దొరబాబు, నల్లల శ్రీను పాల్గొన్నారు.



బైక్ ర్యాలీలో మాజీ ఎంఎల్ఎ వర్మ

పవన్‌కి మద్దతుగా టిడిపి బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - పిఠాపురం

టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంఎల్ఎ వర్మ ఆధ్వర్యంలో పట్టణంలో పవన్ కళ్యాణ్‌కు మద్దతుగా బైక్ ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్ర అభివృద్ధితోపాటు, నియోజకవర్గం అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ గుర్తు గాజు గ్లాసుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, జనసేన సైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

వైసిపి ఇంటింటా ప్రచారం

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని నీలాద్రి రావు పేట, గండేపల్లి గ్రామాల్లో వైసిపి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గండేపల్లిలో మద్దిపట్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రచారం జరిగింది. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులు తోట నరసింహం, చలమలశెట్టి సునీల్‌ఉన గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేష్ బాబు, ఉప సర్పంచ్ గండికోట శ్రీను, నాయకులు కాకి శ్రీను, ఇనుగంటి గోపాలకృష్ణ, తుపాకుల సత్తిబాబు, మట్ట శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఈదురుగాలులు.. భారీ వర్షం

- నేలకొరిగిన కూరగాయలు, పండ్ల తోటలు
- తడిచిన ధాన్యంరాశులు
- నేల నంటిన విద్యుత్ స్తంభాలు
- స్తంభించిన జనజీవనం
- ఆందోళన చెందుతున్న రైతులు


కె.గంగవరం మెయిన్ రోడ్డుపై తడిసిన ధాన్యం


ఆత్రేయపురం మండలంలో దెబ్బతిన్న అరటి తోట

ప్రజాశక్తి-యంత్రాంగం

ద్రోణి ప్రభావంతో మంగళవారం ఈదురుగాలులతో కూడిన భారీవర్షం కురిసింది. ఈదురుగాలులకు పలుచోట్ల చెట్లు నేలకూలాయి. పంటలు దెబ్బతిన్నాయి. కూరగాయల తోటలు నేలనంటాయి. విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. లోతట్టు ప్రాంతాలు,కాలనీలు, రహదారులు నీటితోనిండాయి. భారీ వర్షానికి జనజీవవనం స్తంభించింది.

ఆత్రేయపురం: అల్పపీడన ప్రభావంతో మంగళవారం సాయంత్రం మండలంలోని గ్రామాలలో కురిసిన భారీ వర్షానికి మరియు ఈదురు గాలులకు జనజీవనం స్తంభించింది. బొబ్బర్లంక అమలాపురం వెళ్లే రోడ్లో చెట్లని విరిగిపోయి రోడ్డుమీద పడిపోవడంతో ట్రాఫిక్ ఎక్కడికి అక్కడ నిలిచిపోయింది. అలాగే తాడిపూడి లో విద్యుత్ స్తంభాలు విరిగిపోవడంతో ట్రాన్స్‌ఫార్మర్లు నేలకొరిగాయి. అరటికీ అపర నష్టం వాటిల్లింది. అక్కడక్కడ అరటి తోటలు నేలకొరిగాయి. రైతులు రోడ్లపై ఆరబెట్టుకున్న ధాన్యాన్ని బరకాలు వేసినప్పటికీ గాలుల బీభత్సానికి బరకాలు ఎగిరిపోయి ధాన్యం తడిసి ముద్దయింది. గ్రామాలలో అక్కడక్కడ విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో విద్యుత్ అంతరాయం కలిగింది అకాల వర్షం రైతులకు నష్టం తెచ్చినప్పటికీ వేసవి నుండి ప్రజలు కాస్త ఉపశమనం పొందారు . **రామచంద్రపురం:** అకాల వర్షం వల్ల దాళ్వా రైతులకు నష్టం వాటిల్లింది. కె.గంగవరం మండలంలోని పలు గ్రామాల్లో ధాన్యం రాశులు నీట మునిగాయి. ఇప్పటికే 80 శాతం వరి కోతలు పూర్తి కాగా మరో 20 శాతం వరిచేలు కోత కు సిద్ధంగా ఉన్నాయి. అకాల వర్షంతో ధాన్యం రాశులు తడిసిపోవడంతో రైతన్నలు ఇక్కట్లకు గురయ్యారు. కోటిపల్లి లోని పలు వీధుల్లో వర్షం నీరు నిలిచిపోయి ఉండడంతో ప్రజలు ఇక్కట్ల గురయ్యారు. అయితే అకాల వర్షంతో ఒకేసారి ఉష్ణోగ్రతలు సాధారణ స్థితికి వచ్చాయి. **కడియం:** మండలం లో మంగళవారం మధ్యాహ్నం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో ఒక్కసారిగా వాతావరణం చల్ల బడింది. విద్యుత్ స్తంభాలు విరిగాయి, చెట్లుకూలాయి. విద్యుత్ సరఫరా నిలిపి పోయింది . వర్షం పడటంతో జన జీవనం స్తంభించింది. మండలం లోని కడియపు లంక పంచాయతీ పరిధి వెంకాయమ్మ పేటలో అయితరెడ్డి మహేష్ కు చెందిన నర్సరీలో కొబ్బరి చెట్టుపై పిడుగుపడింది. **పెరవలి:** మండలంలో ఈదురుగాలులకు, భారీ వర్షానికి పలు గ్రామాల్లో అరటి తోటలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. మల్లేశ్వరం, ఖండవల్లి, ముక్కామల తీపర్రు, కానూరు గ్రామాల్లో అరటి తోటలు విరిగిపోవడంతో రైతులు ఆందోళన చెందారు. కొన్ని తోటలు గెలలు వేయడానికి సిద్ధంగా ఉన్న అరటి తోటలు విరిగిపోవటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. **ఉండ్రాజవరం:** ఈదురు గాలులతో కూడిన భారీ వర్షానికి మండలంలో పలు ప్రాంతాలలో చెట్లు నేలకొరిగాయి. వాటితోపాటు విద్యుత్ లైన్లు తెగిపడ్డాయి. పలుచోట్ల చెట్లు విద్యుత్తు తీగలపై పడటంతో మండలంలో విద్యుత్ సరఫరా కు అంతరాయం కలిగింది. ఉండ్రాజవరం సుధీంద్రబాబు ఆశ్రమం వద్ద ప్రధాన రహదారిపై చెట్టు అడ్డంగా పడటంతో ట్రాఫిక్ కు ఇబ్బంది ఏర్పడింది. వెంటనే స్పందించిన అధికారులు చర్యలు తీసుకోవడంతో ట్రాఫిక్ సమస్య తీరింది. పలు గ్రామాలలో రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోయింది. రోడ్లపై ఆరబోసిన ధాన్యాన్ని రైతులు వడివడిగా సంచులలో నింపి, తడవకుండా జాగ్రత్త చేసుకున్నారు. అక్కడక్కడ అరటి చెట్లు విరిగిపడ్డాయి. మండల ప్రజలు సమయం సాయంత్రం ఏడు గంటలు దాటినప్పటికీ విద్యుత్ సరఫరా లేకపోవడంతో ప్రజలు చీకట్లోనే ఉండాల్సి వచ్చింది. **ఆలమూరు:** ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం రావడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అలాగే డ్రైన్లు పొంగి పోర్లాయి. అలాగే రైతులు తమ సాగు చేసిన పంటలు దెబ్బ తినడంతో భారీగా నష్టపోయారు. ఇందులో భాగంగా మండలంలోని లంక గ్రామాల్లో ముఖ్యంగా మడికి, బడుగువానిలంక, చెముడులంక, చొప్పెల్ల మూలస్థానం, జొన్నాడ, ఆలమూరు తదితర గ్రామాల పరిధిలోని ఉద్యానవన పంటలైన కోకో, అరటి తోటలు, దొండ, కాకర, కీర, వంగ, మిరప, వంటి వివిధ రకాల కూరగాయల తోటలు, పాదులు మొత్తం నేలమట్టం కాగా రైతన్నలు ఆవేదన చెందుతున్నారు. వరి పంట విషయానికి వస్తే గుమ్మిలేరు, మోదుకూరు, నర్సిపూడి, నవాబుపేట, పెనికేరు, కలవచర్ల, పెద్దపల్ల, పినపల్ల, సందిపూడి, చింతలూరు, సూర్యారావుపేటలలో సాగులో 50 శాతం వబ్బిడి కాగా 30 శాతం దాన్యం కల్లాల్లో ఉండిపోయింది. ఇంకా 20 శాతం వరి కోతలు జరగాల్సి ఉంది. దీంతో ఈ అకాల వర్షానికి అన్ని తరగతుల రైతులు నష్టపోయారు.


ఆలమూరు మండలంలో నేలకొరిగిన దొండ పాదు


ఉండ్రాజవరం ప్రధాన రహదారిపై విరిగిపడిన చెట్టు


ఉండ్రాజవరంలో ధాన్యాన్ని ఒబ్బిడి చేసుకుంటున్న రైతులు


కడియపులంక వెంకాయమ్మపేటలో పిడుగుపాటుకు గురైన కొబ్బరిచెట్టు


సందర్శించిన ఉన్నతాధికారులు

విద్యా కానుక స్టాక్ పాయింట్ సందర్శన

ప్రజాశక్తి-అంబాజీపేట

వచ్చే విద్యాసంవత్సర మండల పరిధిలో అన్ని ప్రభుత్వ అన్ని పాఠశాలలకు సరఫరా చేసేందుకు విద్యా కానుక -5లో భాగంగా మండల స్టాక్ పాయింట్లను జిల్లా సమగ్ర అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎ.మధుసూదనరావు, సిఎంఒ బివివి.సుబ్రహ్మణ్యం, డివైఇఒఒ సూర్య ప్రకాశరావుఅంబాజీపేట హైస్కూలులో స్టాక్ పాయింట్ రూములు మంగళవారం సందర్శించారు. మండలానికి 3500 పుస్తకాలు నోట్ బుక్స్ వచ్చాయని పాఠశాలలు తెరిచే నాటికి వాటిని విద్యార్థులకు అందజేయాలని కోరారు. పాయింట్లను ఎప్పటికప్పుడు వెరిఫికేషన్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ-1 కె.వెంకటేశ్వరరావు, ఎంఇఒ-2 మోకా ప్రకాష్, మండల సమగ్ర శిక్షణ సిబ్బంది, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సహకారించాలి

ప్రజాశక్తి-అమలాపురం

స్వేచ్ఛాయుత వాతావరణం లో సాధారణ ఎన్నికలు నిర్వహణకు రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని డిఆర్ఒ ఛాంబర్ నందు జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా డిఆర్ఒ మాట్లాడుతూ కోనసీమ జిల్లాలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యం త్రాల కమిషనింగ్ పూర్తి కాబడి, ప్రస్తుతం పోస్టల్ బ్యాలెట్ ఉద్యోగులకు అత్యవసర సేవలు విభాగాల ఉద్యోగులకు, పోలీసు ఎన్నికల సిబ్బందికి నిర్వహిస్తున్నారని తెలిపారు. మంగళ వారం నుండి హోమ్ ఓటింగ్కు బృం దాలు ఇంటింటా వెళ్లి వద్ధులు, వికలాంగులు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల పోలింగ్ ప్రక్రియను ప్రారంభించామన్నారు. జిల్లాలో పనిచేస్తూ జిల్లాలో ఓటు హక్కు కలిగి ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని కల్పించామన్నారు. వేరే జిల్లాల్లో ఓటు హక్కు కలిగి స్థానికంగా పనిచేస్తున్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌలభ్యాన్ని స్థానిక జిల్లా పరిషత్ బాలురు, బాలికల ఉన్నత పాఠ శాల్లో ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేసి నిర్వహించామన్నారు. జిల్లాకు సంబంధించి అదనంగా ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ఇతర జిల్లాలలో అభ్యర్థులు ఎక్కువగా పోటీలో ఉన్న చోటకు తరలిస్తారన్నారు. కార్యక్రమంలో విభాగపు సూపరింటెండెంట్ టి.వైద్యనాథ శర్మ, భారతీయ జనతా పార్టీ తరపున దూరి రాజేష్, ఇండి యన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున వడ్డీ నాగేశ్వరరావు, బహుజన సమాజ్‌పార్టీతరపున కాశీలక్ష్మీభవాని, తదితరులు పాల్గొన్నారు.

సీ-విజిల్‌మ ఫిర్యాదులపై చర్యలు

ప్రజాశక్తి-అమలాపురం

త్వరలో నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోన సీమ జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనల పై సీ విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలు ఈ విధంగా ఉన్నాయని సిపిఒ, జిల్లా సీ విజిల్ యాప్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీ విజిల్ యాప్ ద్వారా పౌరుల నుంచి ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనల పై అందిన ఫిర్యాదులు రోజువారి నివేదిక ప్రకారం మే 6న 44 ఫిర్యాదులు ఎన్నికల ప్రవర్తన నియమాలు ఉల్లంఘనలపై ఫిర్యాదులు అందగా వీటిలో 41 ఫిర్యాదులను వంద నిమిషాల్లోపు, రెండు ఫిర్యాదులు 100 నిమిషాల పైబడి పరిష్కరించామని, ఒక ఫిర్యాదు పెండింగ్‌లో ఉందని తెలిపారు. సి విజిల్ యాప్ ద్వారా మార్చి నెల 16 వ తేదీ నుంచి మే 6 వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన లకు సంబంధించి 745 ఫిర్యాదులు రాగా వాటి లో 124 ఫిర్యాదులు ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబ ంధించినవి కావని ధ్రువీకరించామన్నారు. మిగిలిన ఫిర్యా దులు 620 ఉండగా వాటిలో 580 ఫిర్యా దులను వంద నిమి షాల్లోపు పరిష్కరించామని, ఒక ఫిర్యాదు పెండింగ్లో ఉంద న్నారు. మిగిలిన 40 ఫిర్యాదులను వంద నిమిషాలు పైబడిన తర్వాతపరిష్కరించామని,ఒక ఫిర్యాదు పెండింగ్‌లో ఉందన్నారు.

హోమ్ ఓటింగ్ పరిశీలన


వికలాంగులు ద్వారా ఓటు స్వీకరిస్తున్న కలెక్టరు శుక్లా

ప్రజాశక్తి-అమలాపురం

పట్టణ పరిధిలోని వడ్డిగూడెం లో మంగళవారం వృద్ధులకు, వికలాంగులు ఇంటి నుంచే ఓటింగ్ వేసే విధానాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయని వద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దనే ఓటు వేసే ప్రక్రియకు ఎన్నికల సంఘం శ్రీకారం చుట్టిందన్నారు. 85 సంవత్సరాలు వయస్సు పైబడి అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధులు, 40 శాతం వికలాంగత్వం కలిగిన వికలాంగులు తమ ఓటు హక్కును వినియోగిం చుకు నేందుకు వీలుగా ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందన్నారు.. తొలిసారిగా 2024 సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఈ అవకాశాన్ని ఓటర్లకు కల్పించిందన్నారు. అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో 109 మంది హోమ్ ఓటింగ్ కు అర్హులని తెలిపారన్నారు. ఓటింగ్ శాతం పెంపొం దించే చర్యల్లో భాగంగా. హోమ్ ఓటింగ్ విధానాన్ని ఎన్నికల సంఘం తీసుకుని వచ్చిందన్నారు. ఇంటి వద్ద నుంచే ఓటు హక్కును వినియో గించుకునే ప్రక్రియ అంతా బూత్ లెవల్ ఆఫీసరు నేతత్వం లోని సిబ్బంది నిర్వహిస్తారన్నారు. 85 ఏళ్ల దాటిన వృద్ధులు, 40 శాతం వికలాంగత్వం ఉన్నట్లు సదరమ్ సర్టిఫికెట్ ఉన్న ఓటర్లు ఈ ప్రక్రియ ద్వారా ఇంటి వద్ద నుంచే ఓటింగులో పాల్గొంటున్నారని అన్నారు. తాము పోలింగ్ బూత్‌కు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవాలా లేక ఇంటి వద్ద నుంచే ఓటు హక్కు వినియో గించుకో వాలా అనేది ఆ ఓటరుదే నిర్ణయమని అన్నారు. హోమ్ ఓటింగ్ ప్రక్రియకు సంబంధించి అధికారులకు ఎన్నికల సంఘం మార్గ నిర్దేశనం చేసిందన్నారు. వృద్ధులు, వికలాంగులు, అనారోగ్యంతో బాధప డేవారు ఆయా బూతు స్థాయి ఆఫీసరు పరిధిలో ఎంతమంది ఉన్నారనేది తొలుత బిఎల్ఓ, గ్రామ, వార్డు సచివా లయ ఉద్యోగులు గుర్తిస్తారని. అనంతరం ఆ ఓటరు ఉన్న ఇంటిని బిఎల్ఒ సిబ్బందితో కలిసి సందర్శించి ఫారం-12-డి అందించి అంగీకారం కోరతారన్నారు. అనంతరం రెండో విడతలో ఆయా ఓటరు ఓటు హక్కు వినియోగించుకునేందుకు బ్యాలెట్ బాక్స్ సహా వృద్ధులు, విభిన్న ప్రతిభావంతుల పోలింగ్ శాతం పెంచేందుకు, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియో గించుకునేలా ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేసిందన్నారు. హోమ్ ఓటింగులో సెక్టోరల్ అధికారి, సూక్ష్మ పరిశీలకులు, పోలింగ్ బూత్ అధికారి, పోలింగ్ సిబ్బంది, వీడియో గ్రాఫర్ ఉంటారని తెలిపారు. ఓటింగ్ ప్లాట్‌ఫాం ఏర్పాటు చేస్తారని, ఓటింగ్ విధానం పూర్తిగా రహస్యంగా ఉంటుందన్నారు. ఆయా ఓటర్ల ఇంటికి వెళ్లి. ఓటింగ్ ప్రక్రియ నిర్వహిస్తుందని ఓటు హక్కు ప్రక్రియ అంతా ఎన్నికల సంఘం వీడియోగ్రఫీ చేస్తుందన్నారు. ఓటుహక్కు వినియోగిం చుకున్న అనంతరం బ్యాలెట్ బాక్సులను సంబంధిత రిటర్నింగ్ అధికారి వారి కార్యాల యానికి తరలిస్తారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.మనోహర్, ఇంటి నుంచి ఓటింగ్ బృంద సభ్యులు పాల్గొన్నారు.



కూలిపోయిన మండపం స్లాబ్

స్లాబ్ కూలి యువకుని మృతి

ప్రజాశక్తి - సీతానగరం

కోరుకొండ మండలం జంభూపట్నంలో అంబేద్కర్ విగ్రహం మండపం స్లాబ్ కూలి పోవడంతో యువకుడు మృతి చెందగా, మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. వీరు సీతానగరం మండలం సింగవరం గ్రామానికి చెందిన వారు. సీతానగరం మండలం సింగవరానికి చెందిన మోర్తా శ్యామ్ కుమార్, పథ్వీ సాయి మంగళవారం కోరుకొండ మండలంలో నిర్వహించిన సిఎం సబకు వెళ్లారు. సభ అనంతరం తిరుగుపయనమయ్యారు. ఈ సమయంలో భారీ వర్షం రావడంతో జంబూపట్నం సమీపంలో అంబేద్కర్ విగ్రహం ఉన్న మండపంలోకి చేరుకున్నారు. వర్షానికి శ్లాబ్ ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ప్రమాదంలో మోర్తా శ్యామ్, పృథ్వీసాయి తీవ్రంగా గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలిస్తుండగా శ్యామ్‌కుమార్(21) మృతి చెందాడు. తలకు తీవ్రంగా గాయం కావడంతో పథ్వీ సాయి రాజమహేంద్రవరంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనతో సింగవరం గ్రామంలో విషాదం అలముకుంది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

పవన్‌కు ఐక్యరాజ్య సమితి గుర్తింపుపై హర్షం

ప్రజాశక్తి -కరప, కాకినాడ రూరల్

పవన్ కళ్యాణ్‌ను ఐక్యరాజ్యసమితి గుర్తించడం హర్షనీయమని, ప్రజల కోసం నిస్వార్ధంగా పనిచేసే నాయకులకే అక్కడ స్థానం దక్కుతుందని, అక్రమాలు అన్యాయాలు చేసే జగన్‌ను జైళ్లు గుర్తిస్తాయని కూటమి అభ్యర్థి పంతం నానాజీ అన్నారు. మంగళవారం కాకినాడ రూరల్ మండలం గురజానపల్లి గ్రామంలో రోడ్ షో నిర్వహించారు. గురజానపల్లి కార్యకర్తలు, నాయకులు ఆయన్ని గజమాలతో సత్కరించారు. అనంతరం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 22న ఐక్యరాజ్యసమితి సమావేశంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పాల్గొంటారన్నారు. దేశంలో నిస్వార్ధంగా పనిచేసే నలుగురు నాయకులకు మాత్రమే స్థానం కల్పించారన్నారు. జగన్మోహన్ రెడ్డి అవినీతి, అక్రమాలు, దోపిడీ, రౌడీయిజం చేయడంతో జైల్లో గుర్తింపు పొందాడన్నారు. ఇలాంటి వ్యక్తికి మరొకసారి రాష్ట్రంలో అధికారం ఇస్తే రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తారన్నారు. ఉమ్మడి మేనిఫెస్టోతో కూటమి మరింత బలపడిందన్నారు. ప్రజల స్పందన చూస్తే కచ్చితంగా అధికారంలోకి రాబోతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పలువురు జనసేనలో చేరిక

కాకినాడ రూరల్ మూడో వార్డులో అనుసూరి నాగమల్లేశ్వరరావు ఆయన అనుచరులతో జనసేన పార్టీలోకి చేరారు. తూరంగి గ్రామం పగడాల పేట జనసేన నాయకులు చోడిపల్లి గంగాధర్, సూరాడ రాంబాబు ఆధ్వర్యంలో 30 మంది జనసేన కండువా వేసుకున్నారు. కరప రామకంచెనగర్‌కు చెందిన వైసిపి నాయకులు 20 మంది చేరారు. వారికి కూటమి అభ్యర్థి పంతం నానాజీ జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన విజయానికి కృషి చేయాలన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి: నానాజీ

పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాలకు రైతులంతా అప్రమత్తంగా ఉండాలని జనసేన కాకినాడ రూరల్ నియోజకవర్గ అభ్యర్థి పంతం నానాజీ అన్నారు. మంగళవారం మండలంలోని గురజానపల్లి గ్రామంలో రోడ్ షో నిర్వహించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కాకినాడ రూరల్ పరిధిలో కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయని, పంట చేతికందే దశలో అకాల వర్షం కురుస్తాదని వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆరుగాలం శ్రమించిన రైతులు నష్టపోకూడదని, చేలల్లో ఉన్న ధాన్యం ఒడ్డుకు చేర్చుకోవాలన్నారు. జిల్లా యంత్రాంగం రైతులకు అన్ని విధాల సూచనలు , సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.

12,329 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగం

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ జిల్లాలో మూడు రోజులుగా నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్‌ను 12,329 మంది వినియోగించుకున్నారని, జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ జరుగుతుందనికలెక్టర్, జిల్లా ఎన్నికల జె.నివాస్ తెలిపారు. మంగళవారం కాకినాడలోని పిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న తొలి రోజు జిల్లా స్థాయి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిమిత్తం చేసిన సదుపాయాలను, పోలింగ్ సరళిని ఆయన పరిశీలించి మాట్లాడారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో ఉద్యోగులకు వచ్చిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో నాలుగు రోజులుగా పోస్టల్ బ్యాలెట్ నిమిత్తం ఉద్యోగులకు ఫెసిలిటేషన్ కల్పించామన్నారు. కాకినాడ జిల్లాలో ఓటు హక్కు ఉండి, కాకినాడ జిల్లాలోనే ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఈ నెల 4, 5, 6 తేదీల్లో ఆయా నియోజకవర్గాల్లో పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించామన్నారు. మూడు రోజులుగా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 12,329 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకున్నారన్నారు. పొరుగు జిల్లాలో ఓటు హక్కు కలిగి, కాకినాడ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు 7, 8 తేదీల్లో రెండు రోజుల పాటు ప్రత్యేకంగా పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పిస్తున్నామన్నారు. ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చిన ఉద్యోగులకు వెరిఫికేషన్, పోలింగ్ ప్రక్రియకు సంబంధించి రెండు బృందాలను ఏర్పాటు చేశామన్నారు.



ఇతర జిల్లాలో ఓటు హక్కు కలిగి, కాకినాడ జిల్లాలో పనిచేస్తున్న సుమారు 4,179 మంది ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ నిమిత్తం జిల్లా ఫెసిలిటేషన్ సెంటర్ లో 13 పోలింగ్ బూత్ లు, 11 వెరిఫికేషన్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఒక్కొక్క పోలింగ్ బూత్‌కి సుమారు 70 మంది ఓటర్లు ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. డా.బిఆర్.అంబేద్కర్ కొనసీమ, అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి జిల్లా ఇలా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మొత్తం 25 జిల్లాలకు సంబంధించిన ఉద్యోగుల కాకినాడ జిల్లాలో ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్నారని ఆయన వివరించారు. వీరందరి కోసం ఆయా నియోజకవర్గాల నుంచి బ్యాలెట్ పత్రాలను ఇక్కడకు తీసుకొచ్చామన్నారు. కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ డి.తిప్పేనాయక్, జిల్లా పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి జి.శ్రీనివాసరావు, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి డి.నాగార్జున, సిపిఒ పి.త్రినాథ్ ఉన్నారు.

మైక్రో అబ్జర్వర్లు జవాబుదారీగా ఉండాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాధవీలత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా మైక్రో అబ్జర్వర్లు అత్యంత బాధ్యతయుతంగా, జవాబుదారీ తనాన్ని కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అన్నారు. మంగళవారం స్థానిక ఆనం కళా కేంద్రంలో మైక్రో అబ్జర్వర్లుకు సాధారణ ఎన్నికల పరిశీలకులు కె.బాలసుబ్రహ్మణ్యం, కమల్ కాంత్ సరోజ్ శిక్షణ అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. మైక్రో అబ్జర్వర్ వారి బాధ్యతలను అత్యంత బాధ్యతయుతంగా నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. విధి నిర్వహణలో ఎటువంటి ఆలసత్వానికి తావులేకుండా చూడాలన్నారు. సూక్ష్మ పరిశీలకులు ఎప్పటికప్పుడు సాధారణ పరిశీలికులకు నేరుగా నివేదికలు నివేదించాలన్నారు. పోలింగ్ బూత్ స్థితి తదితర అంశాలపై పోలింగ్ సమయంలో పోలింగ్ ఏజెంట్లు, ఎన్నికల ఏజెంట్లు, ఓటర్లు చేసిన ఫిర్యాదులు గమనించి ఫిర్యాదుల తీవ్రత స్వభావాన్ని అర్థం చేసుకొని తక్షణ చర్యలను చేపట్టి బాధ్యతగా వ్యవహరించాలన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ సమయానికి ముందుగానే మాక్ పోలింగ్ ఉదయం 5 గంటల 30 నిమిషాలకు నిర్వహించాలన్నారు. మాక్ పోలింగ్ నిర్వహణలో పోలింగ్ ఏజెంట్లు సమక్షంలో నిర్వహించాలన్నారు. వారు సమయానికి అందుబాటులో లేకుంటే ప్రిసైడింగ్ ఆఫీసర్ నిర్వహించొచ్చని తెలిపారు. మాక్ పోలింగ్‌లో మినిమం 50 ఓట్లు వేయాలని, అలా వేసిన స్లిప్పులను నల్ల కవర్లలో సీల్ వేసి ఉంచాలన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ రోజున పోలింగ్ బూత్‌లలో జరిగే ప్రతి అంశాన్నీ నిశితంగా పరిశీలించి ఏమైనా ఇబ్బంది ఉంటే ప్రిసైడింగ్ ఆఫీసర్‌కు వెంటనే తెలియజేయాలన్నారు. వాటిని సరి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ఎటువంటి ప్రచారాలు నిర్వహించకుండా జాగ్రత్త వహించాలన్నారు. 200 మీటర్ల పరిధిలో ఎటువంటి రాజకీయ శిబిరాలు లేకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల విధుల్లో సిబ్బంది ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై ఎన్నికల కమిషన్ తీసుకునే చర్యలకు బాధ్యత వహించాలన్నారు. ఎన్నికల సిబ్బంది పోలింగ్ ముందు రోజు 12వ తేదీ ఉదయమే విధులకు హాజరై పోలింగ్ సామగ్రిని పోలింగ్ పంపిణీ కేంద్రాల నుంచి తీసుకెళ్లాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ ముందు రోజే పోలింగ్ కేంద్రాలకు వెళ్లి అక్కడ ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పోలింగ్ రోజు ఉదయం సిబ్బంది అందరూ 4 గంటల 30 నిమిషాలకు పోలింగ్ కేంద్రాల వద్ద సిద్ధంగా ఉండాలన్నారు. పోలింగ్ సిబ్బందికి ఎటువంటి సందేహాలు ఉన్న నోడల్ అధికారని సంప్రదించి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డిఆర్ఒ జి.నరసింహులు, మైక్రో అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు స్లిప్‌ల కోసం కంట్రోల్ రూమ్

ప్రజాశక్తి-కాకినాడ

ఓటరు సమాచార స్లిప్ అందకపోతే అటువంటి ఓటర్ల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు తెలిపారు. మంగళవారం ఆయన ఓటరు సమాచార స్లిప్‌ల పంపిణీ ప్రగతిపై ఎన్నికల సిబ్బంది, అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ నియోజకవర్గంలో 234 పోలింగ్ బూత్‌ల పరిధిలో ఓటరు సమాచార స్లిప్‌లను పంపిణీ చేశామన్నారు. ఓటర్ స్లిప్‌లు అందకపోతే కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 0884 2349400కు కాల్ చేసి తెలుసుకోవచ్చున్నారు. ఓటరు గుర్తింపు సంఖ్య, పోలింగ్ బూత్ నెంబర్, పోలింగ్ స్టేషన్ చిరునామా సహా అన్ని వివరాలను కాల్ సెంటర్‌లో తెలియజేస్తారన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ కాల్ సెంటర్ పనిచేస్తుందని రిటర్నింగ్ అధికారి వెంకటరావు చెప్పారు. సిటీ నియోజకవర్గ ఓటర్లు అవసరమైతే ఈ కాల్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఉచిత బస్సు హామీపై ఆటో డ్రైవర్ల నిరసన

కడియం : ఎన్నికల వేళ టిడిపి ప్రవేశపెట్టిన మహిళల ఉచిత బస్ సర్వీసు హామీను నిలిపివేయలని మండపేట అసెంబ్లీ నియోజకవర్గ ఆటో ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం మండపేటలో ఆటో డ్రైవర్లు నిరసన తెలిపారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి వైసిపి నాయకుడు నేమాని రాజశేఖర్ నాయకత్వం వహించారు. మారేడుబాక నుంచి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్ఆర్అర్ ఆటో యూనియన్ నుంచి తాడాల వీరప్రసాద్, గణేష్ ఆటో యూనియన్ నుంచి బొత్సా ప్రసాద్, ఐక్య కార్యాచరణ యూనియన్ నుంచి ముమ్మిడివరపు ఆదినారాయణ, కరుణామయ ఆటో యూనియన్ నుంచి సన్నాల ధనరాజ్, ఐక్యత ఆటో యూనియన్ నుంచి హరిబాబు ఆధ్వర్యంలో ఈ ర్యాలీ జరిగింది.

కాకినాడ జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి

వైసిపి ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ జిల్లాను సమగ్ర అభివృద్ధికి వైసిపి ప్రభుత్వం కృషి చేస్తుందని కాకినాడ పార్లమెంటు అభ్యర్థి చలమలశెట్టి సునీల్ అన్నారు. మంగళవారం ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్లో జరిగిన శెట్టిబలిజ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మరోసారి వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జిల్లాలో అవసరం మేరకు పరిశ్రమలను అందుబాటులోకి తీసుకొస్తానన్నారు. తాను ఎంపీగా గెలిచిన వెంటనే 400 గ్రామాలను రూ.400 కోట్లతో అభివృద్ధి చేస్తానన్నారు. కాకినాడ రూరల్, పెద్దాపురం, సామర్లకోట ప్రాంతాల్లో పారిశ్రామిక వాడల్లో మరిన్ని పరిశ్రమలను అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని హామీ ఇచ్చారు. నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రణాళిక బద్ధంగా జిల్లా అభివృద్ధికి కషి చేయడంతో పాటు ఉద్యోగావకాశాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. కాకినాడ రూరల్ అభ్యర్థి కురసాల కన్నబాబు మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో రూరల్ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివద్ధి చేశానని, రాబోయే రోజుల్లో మళ్లీ వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రణాళికా బద్ధంగా మరింత అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. అన్ని వర్గాల సంక్షేమమే తమ లక్ష్యం అన్నారు. ప్రభుత్వం ఇప్పటికే బడుగు, బలహీన వర్గాల కోసం అనేక పథకాలను తీసుకొచ్చి అమలు చేస్తున్న అంశాలను గుర్తు చేశారు. బడుగు వర్గాలకు రాజకీయ పదవుల్లో మంచి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో వైసిపి సీనియర్ నేత పిల్లి సుభాష్ చంద్రబోస్, బిసి సెల్ నాయకుడు గుబ్బల తులసీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చలమలశెట్టి సునీల్